మనం

అనంతపురం/శ్రీ సత్యసాయి జిల్లా

గురువారం - 12 - నవంబర్ - 2026 : పేజీలు 8

ఎన్నికలు నిర్వహించడానికి ప్రత్యేక ప్రభుత్వ గెజిట్ అధికారులు



- మండల ప్రజా పరిషత్‌కు సభ్యుడు (కో-ఆప్టెడ్), అధ్యక్షుడు మరియు ఉపాధ్యక్షుడి ఎన్నికను నిర్వహించడానికి ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ గెజిటెడ్ అధికారుల నియామకం
- జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్

అనంతపురం, కలెక్టరేట్ నవంబర్ 11 మనం న్యూస్ : రాష్ట్ర ఎన్నికల సంఘం మండల ప్రజా పరిషత్‌ల సభ్యుడు (కో-ఆప్టెడ్), అధ్యక్షుడు మరియు ఉపాధ్యక్షుడు మరియు సభ్యులు (కో-ఆప్టెడ్) ఎన్నికల నిర్వహణ కోసం నోటిఫికేషన్ జారీ

మిగతా 2లో

జగన్‌ని కలిసిన నూతన మేయర్ సి.రమేష్ గౌడ్

- రమేష్ గౌడ్‌ను అభినందించిన మాజీ సీఎం వైయస్ జగన్
- నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచన
- ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుని మరింతగా ఎదగాలని ఆకాంక్ష



అనంతపురం, నవంబర్ 11, మనంన్యూస్ : అనంతపురంనగరమేయర్‌గా ఎన్నికైన చిట్లూరి రమేష్ గౌడ్ తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన మేయర్ రమేష్ గౌడ్‌ను వైయస్ జగన్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతపురం నగర ప్రజలు తనపై,

మిగతా 2లో



పేదల గుండెల్లో అంబికా..!



- రోగుల బంధువుల కష్టాలను తీర్చిన అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ
- అనంతపురం జీజీహెచ్‌లో ఎన్టీఆర్ విశ్రాంతి భవనానికి రూ.75 లక్షల ఎంపీ నిధులు
- మహిళలు, పురుషులకు వేర్వేరుగా ప్రత్యేక విశ్రాంతి గదులు
- రోగుల బంధువులకు ఫర్నిచర్ సదుపాయాలు కల్పించిన ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు
- ప్రతిరోజూ చాలా మందికి విశ్రాంతి భవనం ద్వారా ఊరట

పేదల కష్టాలను గుర్తించి వారికి అండగా నిలవడమే లక్ష్యంగా అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ చేపట్టిన సేవా కార్యక్రమం పలువురి ప్రశంసలు అందుకుంటోంది. ఎంపీ నిధులు 2024 - 2025 నుంచి అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి (జీజీహెచ్) వచ్చే రోగుల బంధువుల ఇబ్బందులను గుర్తించిన ఎంపీ.. వారి కోసం ఎన్టీఆర్ విశ్రాంతి భవన నిర్మాణానికి రూ.75 లక్షల నిధులను మంజూరు చేశారు. అనంతపురం జిల్లా కేంద్రంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ కేంద్రాల యాజమాన్యాలు ఫర్నిచర్ సమకూర్చాయి.

అనంతపురం జీజీహెచ్ నుంచి మనం కరస్పాండెంట్ కొత్తూరు లక్ష్మీనారాయణ, నవంబర్ 11: ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగుల వెంట వచ్చే కుటుంబ సభ్యులు, బంధువులు ఉండేందుకు సరైన వసతి లేక ఎన్నో ఇబ్బందులు పడుతుంటారు. ముఖ్యంగా దూర ప్రాంతాల నుంచి వచ్చే పేదలు రాత్రింబవళ్లు ఆసుపత్రి ఆవరణలోనే కాలం వెళ్లదీస్తుంటారు. ఈ పరిస్థితిని దృష్టిలో

మిగతా 2లో






డయాగ్నస్టిక్ సెంటర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎంపీ అంబిక





అనంతపురం నవంబర్ 11 మనంన్యూస్ : కర్ణాటక రాష్ట్రం బళ్లారి హౌసింగ్ బోర్డ్ కాలనీ, ఇన్ఫంట్రీ రోడ్‌లో ఏర్పాటు చేసిన విఇఎస్ టి ఎ .డయాగ్నస్టిక్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అనంతపురంపార్లమెంటుసభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఎం.పి. అంబికా తో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుటుంబ మరియు ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ , హిందూపురం పార్లమెంట్ సభ్యుడు పార్థసారథి , రాయదుర్గంశాసనసభ్యులు, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు , బళ్లారి ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి,ఎడిసిసి బ్యాంక్ చైర్మన్ కేశవరెడ్డి , బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సంధిరెడ్డి శ్రీనివాస్ ,స్థానిక డిప్యూటీ మేయర్ జానకమ్మ , నాయకులు, కార్యకర్తలు, ఆసుపత్రి కమిటీ సభ్యులు మరియు ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

మిగతా 2లో



మడకశిరలో రెచ్చిపోతున్న అధిక వడ్డీ వ్యాపారస్తులు



మిగతా 2లో

- ఓ బాధితుడిపై వడ్డీ వ్యాపారస్తుడు దాడి తలకు బలమైన గాయం
- బాధితుడు స్థానిక పోలీసు స్టేషన్లో పిర్యాదు

మడకశిర, నవంబర్ 11,మనంన్యూస్: మడకశిర పట్టణంలో అధిక వడ్డీ వసూలు వ్యాపారస్తుల ఆగడాలు రోజురోజుకి పెరిగి పోతున్నను పట్టించుకునే నాథుడే కరువయ్యారని పట్టణ ప్రజలు చర్చించుకోవడం కన్పించింది. అధిక వడ్డీ వ్యాపారాస్తులు



డయాగ్నస్టిక్ సెంటర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎంపీ అంబిక

మాట్లా డుతూ డయాగ్నస్టిక్ సెంటర్‌ను ఏర్పాటు చేసిన డాక్టర్ ఆకాష్ ను ఈ సందర్భంగా అభినందిస్తున్నానని,బళ్లారితో పాటు రాయదుర్గం, బొమ్మనహాళ్, డి.హిరేహాళ్, విడపనకల్లు తదితర సరిహద్దు ప్రాంతాల ప్రజలకు తక్కువ ఖర్చుతో ఆధునిక వైద్య పరీక్షలు అందుబాటులోకి రావడం ఎంతో ఉపయోగకరమని,సి.టి.స్కాన్, అల్ట్రాసౌండ్, క్యాన్సర్ నిర్ధారణతో పాటు వివిధ రకాల ఆధునిక వైద్య పరీక్షలు అందుబాటులో ఉండటం వల్ల వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి, సకాలంలో చికిత్స పొందేందుకు ఈ కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంజీవని, ఆయుష్మాన్ భారత్ వంటి ఆరోగ్య పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, పేద, మధ్యతరగతి కుటుంబాలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వాలు నిరంతరం కృషి చేస్తున్నా యని,ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ, అందుబాటులో ఉన్న వైద్య సేవలు మరియు ప్రభుత్వ ఆరోగ్య పథకాలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నానని తెలియజేశారు.



పేదల గుండెల్లో అంబికా..!





ఉంచుకుని ఎంపీ అంబికాలక్ష్మీనారాయణ ప్రత్యేకచొరవ తీసుకు న్నారు. మహిళల కోసం రూ.35 లక్షలు, పురుషుల కోసం రూ.40 లక్షలతో ప్రత్యేక విశ్రాంతి భవనాలను ఏర్పాటు చేయించారు. మరోవైపు విశ్రాంతి భవనంలో అవసరమైన ఫర్నిచర్ సదుపాయా లను కల్పించేందుకు జిల్లా కేంద్రంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రులు,డయాగ్నోస్టిక్ కేంద్రాల యాజమాన్యాలు ముందుకొచ్చాయి. కేర్ అండ్‌క్యూర్‌హాస్పిటల్స్, సత్యం డయాగ్నోస్టిక్స్, స్టార్ డయాగ్నోస్టిక్స్ ఎంఆర్ఐ అండ్ సీటీ స్కాన్ సెంటర్, శ్లోక డయాగ్నోస్టిక్స్, కిమ్స్ సవీరా హాస్పిటల్, కావేటి మల్టీస్పెషాలిటీ హాస్పిటల్, సూర్య హాస్పిటల్, మైత్రి హాస్పిటల్, ప్రైమ్, మ్యాక్స్ స్కాన్స్ అండ్ ల్యాబ్, కుమార్ హాస్పిటల్, సన్‌రే హాస్పిటల్స్, శ్రీ మహావీర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, మహతి హాస్పిటల్, మార్క్ హార్ట్ హాస్పిటల్, శ్రీ ఎస్.ఎస్. యశోద హాస్పిటల్ యాజమాన్యాలు ఫర్నిచర్‌ను సమకూర్చి తమ వంతు సహకారం అందించాయి. ప్రస్తుతం ఎన్టీఆర్ విశ్రాంతి భవనంలో ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో రోగుల బంధువులు సేదతీరుతున్నారు. ఆసుపత్రికి వచ్చే పేద కుటుంబాలకు ఈ భవనం ఎంతో ఉపయోగకరంగా మారింది. ఒకవైపు ప్రజాప్రతినిధి చొరవ, మరోవైపు ప్రైవేట్ ఆసుపత్రుల సామాజిక బాధ్యత కలగలిసి పేద రోగుల బంధువులకు ఉపశమనం కలిగిస్తున్నాయి. రోగుల బంధువుల కష్టాలను గుర్తించి వారికి ఆత్మీయతతో కూడిన వసతి కల్పించిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



ఎన్నికలు నిర్వహించడానికి ప్రత్యేక ప్రభుత్వ గెజిట్ అధికారులు

మొదటిపేజీ తరువాయి...

చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ తెలిపారు.ఈ మేరకు ప్రతి మండల ప్రజా పరిషత్ సభ్యుడు (కో-ఆప్టెడ్), అధ్యక్షుడు మరియు ఉపాధ్యక్షుడి ఎన్నికను నిర్వహించడానికి ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ గెజిటెడ్ అధికారులకు అధికారం ఇస్తూ ఉత్తర్వులు జారీ చేయబడ్డాయని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేసేందుకు జిల్లాలోని 31 మండలాలకు 31 మంది ప్రభుత్వ గెజిటెడ్ అధికారుల నియామకం చేయడం జరిగిందని తెలిపారు.1. అనంతపురం మండలానికి ఆర్‌సిటిసి డీర్ /ఫ్యాకల్టీ, ఎస్ ఈ పి.నారాయణ స్వామిని ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి గెజిటెడ్ అధికారిగా నియమించడం జరిగింది.2. ఆత్మకూరు మండలానికి పశుసంవర్ధక శాఖ ఏడి కిరణ్ కుమార్ రెడ్డి.3.బుక్కరాయసముద్రం మండలానికి ఉరవకొండ సిడిపిఓ బివిఎన్.శ్రీదేవి.4.గార్లదిన్నె మండలానికి అనంతపురం డిఎస్డివో ఎస్.ఎం.మంజుల.5. కూడేరు మండలానికి అనంతపురం ఐసిడిఎస్ పిడి సాజిదా బేగం.6. నార్పల మండలానికి ఐసిడిఎస్ సిడిపిఓ ఎన్. భారతి.7. పెద్దపప్పూరు మండలానికి ఏపీ మార్కెట్ జిల్లా మేనేజర్ పిఎం.పెన్నేశ్వరి.8. పుట్లూరు మండలానికి ఏడిసిసి బ్యాంక్ డిప్యూటీ రిజిస్టర్ బి.నాగరాజు.9. రాప్తాడు మండలానికి అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.రవి.10. సింగనమల మండలానికి సింగనమల సిడిపిఓ సి.లలితమ్మ.11. తాడిపత్రి మండలానికి పశుసంవర్ధక శాఖ ఏడి ఎస్.ఖాదర్ భాష.12. యల్లనూరు మండలానికి బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ జిల్లా కన్వీనర్ జి.హర్షద్ వలి.13. బెలుగుప్ప మండలానికి రాయదుర్గం పీఆర్ఐ సబ్ డివిజన్ డిఈఈ బిఎన్ఎన్.ప్రసాద్.14. బొమ్మనహాల్ మండలానికి విజిలెన్స్ అండ్ క్వాలిటీ కంట్రోల్-2 డిఈఈ గోపాల్ నాయక్.15. బ్రహ్మసముద్రం మండలానికి కళ్యాణదుర్గం అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్.పి.ఎల్లప్ప.16. డి.హీరేహాల్ మండలానికి ఫారెస్ట్ శాఖ ఎఫ్ఆర్ఓ రామచంద్రుడు.17. గుమ్మగట్ట మండలానికి పశుసంవర్ధక శాఖ ఏడి బి.శ్రీనివాసులు.18. కళ్యాణదుర్గం మండలానికి అడల్ట్ ఎడ్యుకేషన్ డిడి ఎస్.వెంకటేశ్వర్లు.19. కంబదూరు మండలానికి డ్వామా పీడీ ఎన్.సలీం భాష.20. కనేకల్ మండలానికి పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సి.హెచ్.లక్ష్మీ శైలజ.21. కుందుర్పి మం డలానికి సెట్టూరు ఏరియా వెటర్నరీ హాస్పిటల్ ఎడి కె.నాగలింగేశ్వరరెడ్డి.22. రాయదుర్గం మండలానికి వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ వి.అమరేశప్ప.23. సెట్టూరు మండలానికి రిజిస్ట్రేషన్ శాఖ జిల్లా రిజిస్టర్ బి.శ్రీనివాసులు.24. గుత్తి మండలానికి అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటరాముడు.25. గుంతకల్లు మండలానికి జిల్లా బీసీ వెల్ఫేర్ డిడి కుమ్మా కొతారి.26. పామిడి మండలానికి అనంతపురం డిఎంహెచ్ఓ కార్యాలయం స్టాలిటికల్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ.27. పెద్దవడుగూరు మండలానికి అనంతపురం డివిఈఓ వెంకటరమణ నాయక్.28. ఉరవకొండ మండలానికి జిల్లా వ్యవసాయ శాఖ జెడి ఎన్.సాలురెడ్డి.29. వజ్రకరూరు మండలానికి అనంతపురం డ్వామా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రామకృష్ణ..30. విడపనకల్లు మండలానికి అనంతపురం జిల్లా స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు ఆఫీసర్ నాసరరెడ్డి.31. యాడికి మండలానికి ఫుడ్ సేఫ్టీ శాఖ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోల్ ఆఫీసర్ కే.షమీమ్ భాషలను గెజిటెడ్ అధికారులుగా నియామకం చేయడం జరిగింది.

జగన్‌ని కలిసిన నూతన మేయర్ సి.రమేష్ గౌడ్

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని రమేష్ గౌడ్‌కు వైయస్ జగన్ సూచించారు. ప్రజల పక్షాన నిలబడుతూ నగరాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని, అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని ముందుకు సాగాలని దిశానిర్దేశం చేశారు. అధికార కూటమి శ్రేణులు ఎన్నికుట్రలు, ప్రలోభాలు,బెదిరింపులకు పాల్పడినా వాటికి వెరవ కుండా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచిన అనంతపురం నగర ప్రజలవిశ్వాసాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రతి ప్రజాప్రతినిధిపైనా ఉందని పేర్కొన్నారు. అలాంటి ప్రజలకు సేవ చేసే గొప్ప అవకాశం లభించిందని, వారి ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని, రాజకీయంగా మరింతఉన్నత స్థాయికి ఎదగాలని రమేష్‌గౌడ్‌ను ఆశీర్వదిం చారు. ఈ సందర్భంగా రమేష్‌గౌడ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి మేయర్‌గా అవకాశంకల్పించిన వైయస్‌జగన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన రాజకీయ ప్రస్థానంలో అండగా నిలిచిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్‌నాయకులు, పార్టీ కార్యకర్తలు,శ్రేణులు,అనంతపురం నగర ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని పేర్కొన్నారు. తనకు లభించిన అవకాశాన్ని బాధ్యతగా భావించి,ప్రజలసమస్యలపరిష్కారానికి,నగరాభివృద్ధికి అంకిత భావంతో పనిచేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ కుటుంబ సభ్యులు కూడా వైయస్ జగన్‌ను కలిశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు అనంత వెంకట్రామిరెడ్డి, సాకే శైలజానాథ్, తలారి రంగయ్య, నరేష్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మడకశిరలో రెచ్చిపోతున్న అధిక వడ్డీ వ్యాపారస్తులు

అరాచకంనకు బలైపోయిన ఓ బాధితుడు తనపై దాడికి పాల్పడిన నేపథ్యంలో తలకు బలమైన దెబ్బలు తగలడంతో ఓ వ్యక్తి ప్రస్తుతం అస్పత్రిలో చికిత్స పొందుతున్న సంఘటన మడకశిర పట్టణంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మడకశిర పట్టణానికి చెందిన వీరశైవ వర్గంనకు చెందిన బాధితుడు మల్లికార్జున అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.మల్లికార్జున గతంలో ఓ ఫైనాన్సియర్ వద్ద రూ 2లక్షలు అప్పుగా తీసుకున్నానని,తాను ఇసుకున్న అప్పుకు పూచి కత్తుగా గత 6నెలలు క్రితమే తన స్వంత పట్టా సైట్ స్థలం 3.5 సెంట్స్ భూమిని సదరు ఫైనాన్స్ యజమాని పేరిట ఇంటి స్థలంను తిజిస్ట్రేషన్ చేయించడం జరిగిందన్నారు. అయినప్పటికీ సదరు వడ్డీ వ్యాపారస్తుడు వారంనకు రూ 100కు రూ 10,30 వరకు అధిక వడ్డీల ప్రకారం లెక్కగట్టి రెండేళ్లకు మొత్తం రూ 30లక్షలు అయ్యిందని ఆ వడ్డీ వ్యాపారస్తుడు ఆదివారం తన నివాసం వద్దకు వచ్చి నన్ను నానా దుర్భాషాలాడుతూ అందరు చూస్తుండగానే కుర్చీ విరిగి పోయేటట్లు చితక బాధడని దింతో బాధితుడు మల్లికార్జున తలకు బలమైన దెబ్బలు తగలడంతో తాను ప్రస్తుతం అస్పత్రిలో చికిత్స పొందుతున్నాని కన్నీరు మున్నీరుగా విలపిస్తూ తన ఆవేదనను సోషల్ మీడియాలో పంచుకున్నాడు.తనపై ఓ ఫైనాన్సియర్ దాడికి పాల్పడ్డ విషయమై, తనకు జరుగుతున్న అన్యాయం పట్ల స్థానిక అర్బన్ పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేసినట్లు బాధితుడు మల్లికార్జున తెలిపారు.మడకశిర పట్టణంలో అధిక వడ్డీ వసూలు వ్యాపారస్తుల ఆగడాలకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం, ఆవశ్యకత అధికారులు, పోలీసులపై ఎంతైనా ఉందని పట్టణ ప్రజలు కోరారు.

విద్యావ్యాప్తికి బలమైన పునాదులు వేసిన మహనీయుడు మౌలానా ఆజాద్



✦ జాతీయ ఐక్యతకు ప్రతీక.. విద్య ద్వారానే సమాజ ప్రగతి సాధ్యమని చాటిన దార్శనికుడు

✦ ఆజాద్ ఆశయాలు నేటి తరానికి ఆదర్శం కావాలి ✦ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

పుట్టపర్తి, నవంబర్ 11 మనం న్యూస్ : స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించి, స్వతంత్ర భారతదేశంలో విద్యావ్యవస్థ అభివృద్ధికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు, భారతరత్న పురస్కార గ్రహీత, దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడు కలను శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తిలో ఘనంగా నిర్వహించారు. విద్యను సమాజ మార్పునకు శక్తివంతమైన సాధనంగా భావించి, భావితరాల భవిష్యత్తుకు బలమైన పునాదులు వేసిన ఆయన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.బుధవారం పుట్టపర్తిలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ పాల్గొని మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన అందించిన సేవలను, స్వాతంత్ర్యానంతరం దేశ నిర్మాణంలో పోషించిన పాత్రను కొనియాడారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ కేవలం స్వాతంత్ర్య సమర యోధుడిగానే కాకుండా, దేశ విద్యారంగానికి శాశ్వత దిశానిర్దేశం చేసిన గొప్ప విద్యావేత్త, దార్శనికుడని పేర్కొన్నారు. దేశంలో ఆధునిక విద్యావ్యవస్థ అభివృద్ధికి ఆయన వేసిన పునాదులు నేటికీ మార్గదర్శకంగా నిలుస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా ఉన్నత విద్యకు ప్రాధాన్యత కల్పిం చడం, ఐఐటీలు, విశ్వవిద్యాలయాల అభివృద్ధికి కృషి చేయడం, విశ్వవిద్యాలయాల ప్రమాణాలను పెంపొందించేందుకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) ఏర్పాటుకు పునాదులు వేయడం వంటి కీలక నిర్ణయాలు దేశ విద్యారంగ పురోగతిలోమైలురాళ్లుగానిలిచాయని వివరించారు. కులమతాలు, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ప్రజలందరూ ఐకమత్యంతో జీవించాలని ఆకాం క్షించిన గొప్ప జాతీయవాది ఆజాద్ అని కలెక్టర్ అన్నారు. విద్య ద్వారానే వ్యక్తి వికాసం, సామాజిక చైతన్యం, దేశాభివృద్ధి సాధ్యమవుతాయని ఆయన బలంగా విశ్వసించారని గుర్తుచేశారు. ప్రతి ఒక్కరికీ విద్య అందుబాటులో ఉండాలన్న ఆయన ఆశయాన్ని నేటి సమాజం స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా యువత ఆయన జీవిత చరిత్ర, సేవలు, సిద్ధాంతాలను తెలుసుకొని దేశాభివృద్ధిలోభాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. ఒక వ్యక్తి ఆలోచన తరతరాలకు వెలుగు నివ్వగలదనే దానికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం నిదర్శనమని, ఆయన చూపిన విద్యా మార్గం భారతదేశ భవిష్యత్తుకు దిక్సూచిగా నిలుస్తుందనిఈసందర్భంగా పలువురు పేర్కొ న్నారు.ఈకార్యక్రమంలోరీసర్వే ఏడీ విజయశాంతి, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ సిబ్బంది, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొని మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు

పదవి విరమణ పొందిన హోంగార్డుకు సహచరుల ఆపన్నహస్తం



- పదవీ విరమణ పొందిన హోంగార్డుకు సుమారు రూ.4.95 లక్షల ఆర్థిక సాయం
- జిల్లా ఎస్పీ పి.జగదీష్ చేతుల మీదుగా రూ.4,95,580 చెక్కు అందజేత
- ఒక రోజు జీతం అందజేసిన ఉమ్మడి జిల్లా హోంగార్డులను అభినందించిన ఎస్పీ

అనంతపురం, నవంబర్ 11 మనం బ్యూరో : అనంతపురం జిల్లా పోలీసు శాఖలో హోంగార్డుగా సుమారు 34 సంవత్సరాల సేవలందించిన ఎస్. ఒబులేసు పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా తోటి హోంగార్డులు మానవీయతతో ముందుకొచ్చి ఆయనకు అండగా నిలిచారు. ఉమ్మడి అనంతపురం జిల్లా పరిధిలోని హోం గార్డులు తమ ఒక రోజు జీతాన్ని అందించి సమకూర్చిన మొత్తం రూ.4,95,580 విలువైన చెక్కును జిల్లా ఎస్పీ పి. జగదీష్ చేతుల మీదుగా పదవీ విరమణ పొందిన హోంగార్డు ఎస్. ఒబులేసుకు జిల్లా పోలీసు కార్యాల యంలో అందజేశారు.ఈ సందర్భంగా తోటి హోంగార్డుకు అండగా నిలిచి మానవీయతను చాటిన ఉమ్మడి జిల్లాహోంగార్డులను జిల్లా ఎస్పీ అభినందించారు. పోలీసు కుటుంబంలో ఒకరికొకరు అండగా నిలవడం, కష్టసమయంలో సహాయ సహకారాలు అందించడంఅభినందనీయమనిఎస్పీ పేర్కొన్నారు. సుమారు 34 ఏళ్లపాటు పోలీసు శాఖకు సేవలం దించిన హోంగార్డు ఎస్. ఒబులేసు సేవలను ఎస్పీ అభినందిస్తూ, పదవీ విరమణ అనంతరం ఆయన కుటుంబసభ్యులతోసుఖసంతోషాలతో, ఆయురా రోగ్యాలతో జీవించాలనిఆకాంక్షించారు.ఈ కార్యక్ర మంలో ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, ఆర్ ఐ పవన్ కుమార్ , ఆర్ ఎస్ ఐ జాఫర్ , పాల్గొన్నారు.

ఎన్నికల అక్రమాలను నిరసిస్తూ నల్ల బ్యాడ్జీలతో సీపీఎం నాయకుల ఆందోళన

ధర్మవరం నవంబర్ 11 మనంన్యూస్ : ఇటీవల జరిగిన మున్సిపల్, పరిషత్ ఎన్నికల్లో అక్రమాలు చోటుచేసుకున్నాయని ఆరోపిస్తూ సీపీఎం నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం స్థానిక కళాజ్యోతి సర్కిల్‌లోని అంబేద్కర్ విగ్రహం ఎదుట కళ్లకు నల్ల బ్యాడ్జీలు ధరించి ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జంగాలపల్లి పెద్దన్న మాట్లాడుతూ ఎన్నికల్లో చోటుచేసుకున్న అక్రమా లను ప్రజాస్వామ్యవాదులందరూ ఖండించాలని



పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో నామినేషన్ల ప్రక్రియలో అభ్యర్థులను బెదిరించడంతో పాటు, బలవంతంగా నామినేషన్ల ఉపసంహరణ చేయించారని ఆరోపించారు. టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడి ఎన్నికల్లో విజయం సాధించిందని ఆయన విమర్శించారు. అంతేకాకుండా వామపక్ష పార్టీలపై దాడులకు పాల్పడ్డారని ఆరోపించారు. ఎన్నికల అక్రమాలకు సహకరించిన అధికారులపై రాష్ట్ర ఎన్నికలసంఘం తగినచర్యలుతీసుకోవాలని డిమా ండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు ఎస్.హెచ్. భాష, జేవీ రమణ, పట్టణ కార్యదర్శి మారుతి, ఎల్. ఆదినారా యణ, గుంపు హరి, ఖాదర్ భాష, వెంకటస్వామి, మారెప్ప, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

చదువుకు వయసుతో పనిలేదు...ఆగిన చదువుకు మళ్లీ శ్రీకారం



- బూదిలిలో ఓపెన్ స్కూల్ ప్రవేశాలు ప్రారంభం.. బడి మానేసిన వారికి మరో సువర్ణావకాశం
- 14 ఏళ్లు నిండిన వారికి పదో తరగతి.. 15 ఏళ్లు పైబడిన వారికి ఇంటర్‌లో ప్రవేశాలు.. సెలవు రోజుల్లోనే తరగతులు

గోరంట్ల, నవంబర్ 11 మనంన్యూస్ : చదువుకు దూరమైన వారిలో విద్యా వెలుగులు నింపేందుకు మరో మంచి అవకాశం అందు బాటులోకి వచ్చింది. మధ్యలో చదువు ఆపేసిన వారు, వివిధ కారణాలతో పాఠశాల విద్యను కొనసాగించలేకపోయిన వారు తిరిగి తమ విద్యాభ్యాసాన్ని ప్రారంభించేందుకు ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో 2026-27 విద్యా సంవత్సరానికి ఓపెన్ స్కూల్ ప్రవేశాలు ప్రారంభమయ్యాయి.గోరంట్ల మండలంలోని బూదిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ ప్రవేశాల ప్రక్రియకు శ్రీకారం చుట్టినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. గంగాధరప్ప తెలిపారు. 14 సంవత్సరాలు నిండిన వారు పదో తరగతిలో, 15 సంవత్సరాలు పైబడిన వారు ఇంటర్మీడి యట్‌లో చేరేందుకు అర్హులని వివరించారు. ముఖ్య ంగా కుటుంబ ఆర్థిక పరిస్థితులు, ఇతర కారణా లతో మధ్యలోనే చదువును నిలిపివేసిన వారికి ఈ విధానం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.సాధారణ పాఠశాలలకు వెళ్లలేని వారికి అనుకూలంగా సెలవు దినాల్లో మాత్రమే తరగతులు నిర్వహించే సదుపాయం ఉందన్నారు. ఉద్యోగాలు, కుటుంబ బాధ్యతల మధ్య చదువు కోవాలనుకునే వారికి సైతం ఇది చక్కటి అవకాశమని తెలిపారు. చదువుకు దూరమైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్హతలు సాధించాలని ప్రధానోపాధ్యాయులు జి. గంగా ధరప్ప కోరారు. వయసుతో సంబంధం లేకుండా విద్యను కొనసాగించి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ఆయన సూచించారు

స్వాతంత్ర్య సమరయోధులు మౌలానా ఆజాద్ సేవలు స్ఫూర్తిదాయకం

- జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా అనంత పోలీసులు ఘన నివాళి
- స్వాతంత్ర్య ఉద్యమం, విద్యారంగ అభివృద్ధికి విశేష కృషి

అనంతపురం, నవంబర్ 11 మనం బ్యూరో : మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సం దర్భంగా అనంతపురం జిల్లా పోలీసు కార్యాల యంలో బుధవారం ఘనంగా నివాళులర్పించారు. జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ ఎం. నాగభూషణం, ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఆజాద్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఆయన దేశానికి చేసిన సేవలను పోలీసు అధికారులు, సిబ్బంది స్మరించుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... స్వాతంత్ర్య సమరయోధుడిగా, విద్యావేత్తగా, రచయితగా, పాత్రికేయుడిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశానికి విశేష సేవలందించారని తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొనడంతో పాటు దేశ ఐక్యత, సమగ్రత, మత సామరస్యం కోసం కృషి చేశారని గుర్తుచేశారు. స్వతంత్ర భారత తొలి విద్యాశాఖ మంత్రిగా దేశ విద్యారంగ అభివృద్ధికి బలమైన పునాదులు వేశారని పేర్కొన్నారు. ఐఐటీలు, విశ్వవిద్యాలయాల అభివృద్ధి, సాంకేతిక విద్య విస్తరణకు ఆయన చేసినకృషిచిరస్మరణీయ మన్నారు.ఆయన జయ ంతిని జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహించు కోవడం విద్యారంగానికి ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా పేర్కొన్నారు. దేశానికి చేసిన విశేష సేవలకు గుర్తింపుగా 1992లో మరణానంతరం



భారతరత్న పురస్కారంతో ఆయనను గౌరవించా రని తెలిపారు. ఆజాద్ దేశభక్తి, జాతీయ సమైక్యత, విద్యా దృక్పథం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో ఆర్ఐపవన్ కుమార్ ,పోలీసుఅధికారుల సంఘంఅడహక్‌కమిటీ సభ్యు లు సాకేత్రిలోకనాథ్ ,ఆర్ఎస్ఐజాఫర్ , లక్ష్మినారా యణ, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గోవిందవాడలో భక్త కనకదాసు విగ్రహ ప్రతిష్ఠకు ఏర్పాట్లు



బొమ్మనహాల్, నవంబరు 11 మనం న్యూస్ : మండలంలోని గోవిందవాడ గ్రామం లో భక్త కనకదాసు విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చేందుకు గ్రామస్థులు ఏర్పాట్లు చేస్తున్నారు. భక్త కనకదాసు ఆశ యాలు, ఆదర్శాలు, బోధనలు నేటి సమాజానికి ఎంతోస్ఫూర్తిదా యక మని గ్రామస్థులు పేర్కొంటు న్నారు. సమాజంలో సమానత్వం, భక్తిభావం, మానవత్వం, ఐక్యతను చాటిచెప్పిన మహనీయుడు భక్త కనకదాసు అని కొనియాడుతున్నారు.ఆయన జీవిత విశేషాలను, సమాజానికి అందించిన సేవలను భావితరాలకు తెలియ జేయాలనే ఉద్దేశంతో గ్రామంలో విగ్రహ ప్రతిష్ఠ చేపట్టాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా నిర్వహించేందుకు గ్రామ పెద్దలు, యువకులు, భక్తులు సమష్టిగా కృషి చేస్తున్నారు. విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిం చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ వేడుకలో గ్రామ ప్రజలతో పాటు పరిసర గ్రామాల భక్తులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొననున్నారు. భక్త కనక దాసు విగ్రహ ప్రతిష్ఠతో గోవిందవాడ గ్రామంలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరియనుంది.

42వ వార్డులో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నాం



కౌన్సిలర్ ముత్తుకూరు బీబీ

ధర్మవరం నవంబర్ 11 మనం న్యూస్ : పట్టణంలోని రాజేంద్రనగర్ 42వ వార్డులో ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించినట్లు 42వ వార్డు కౌన్సిలర్ ముత్తుకూరు బీబీ తెలిపారు. ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ సూచనల మేరకు వార్డులోని ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని ఆమె పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. వార్డులోని ప్రతి సమస్యపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన అభివృద్ధి పనులు చేపడతామని కౌన్సిలర్ ముత్తుకూరు బీబీ వెల్లడించారు. ప్రజల భద్రత, సంక్షేమం, వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని ఆమె స్పష్టం చేశారు.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు పార్టీ గుర్తింపు కార్డులు అందజేత

ధర్మవరం నవంబర్ 11 మనంన్యూస్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం చేసిన సేవలను గుర్తించి, పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి సూచనలు, ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు పార్టీ నాయకులకు గుర్తింపు కార్డులు బుధవారం అందజేశారు.ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ సంయుక్త కార్యదర్శి దేవరకొండ రమేష్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి ఎం. చౌడప్పలకు పార్టీ గుర్తింపు కార్డులను కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి స్వయంగా అందజేశారు.అనంతరం దేవరకొండ రమేష్, ఎం. చౌడప్ప మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి పార్టీ గుర్తింపు కార్డులు అందజేసిన కేతిరెడ్డి వెంకటరామిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ధర్మవరం నియోజకవర్గంలో కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి గెలుపే ధ్యేయంగా అహర్నిశలు కష్టపడి పనిచేస్తామని పేర్కొన్నారు.అదేవిధంగా 2029 ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తామని వారు తెలిపారు.





బంగారం ధర పలికిన పట్టుగూళ్లు.. కిలో రూ.911...!



ధర్మవరం నవంబర్ 11 మనం న్యూస్ : ధర్మవరం పట్టువిక్రయ కేంద్రంలో బుధవారం పట్టుగూళ్ల ధరలు బంగారం ధరను తలపించాయి. పట్టు రైతులకు గిట్టుబాటు ధరలు లభించడంతో రైతుల్లో ఆనందం వ్యక్తమైంది. పట్టు సహాయక సంచాలకురాలు రాజేశ్వరి తెలిపిన వివరాల మేరకు కుందుర్పి మండలానికి చెందిన రైతు నాగేంద్ర తీసుకొచ్చిన పట్టుగూళ్లకు కిలో రూ.911 గరిష్ఠ ధర లభించింది. అదేవిధంగా కుందుర్పి మండలం అప్పినేపల్లి గ్రామానికి చెందిన రైతు బసవరాజు పట్టుగూళ్లకు కిలో రూ.901, ధర్మవరం మండలం మోటకొండ గ్రామానికి చెందిన రైతు ఆదినారాయణ పట్టుగూళ్లకు కిలో రూ.862 ధర పలికినట్లు ఆమె తెలిపారు.పట్టుగూళ్లకు ఆశాజనకమైన ధరలు లభించడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఇదే విధంగా మార్కెట్‌లో మంచి ధరలు కొనసాగితే తమకు ఆర్థికంగా మరింత మేలు జరుగుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు.



బత్తలపల్లి మండలంలో సర్పంచుల రిజర్వేషన్లు వివరాలు



బత్తలపల్లి, నవంబర్ 11 మనంన్యూస్ : బత్తలపల్లి మండలంలోని 13 గ్రామ పంచాయతీలకు రిజర్వేషన్లు ఖరారు చేసినట్లు బత్తలపల్లి ఎంపీడీవో క్రిష్టప్ప తెలిపారు. ఆయాపంచాయతీలవారీగా రిజర్వేషన్ల వివరాలు బత్తలపల్లి (బీసీ జనరల్)14 వార్డులు,అప్పరాచె రువు(జనరల్ మహి)10 వార్డులు, డి.చెర్లోపల్లి (జనరల్)10 వార్డులు,దంపె(బీసీ జనరల్)10 వార్డులు, ఈదుల ముష్టూరు (ఎస్సీ మహి)10 వార్డులు, గరిశలపల్లి (జనరల్)10 మాల్యవంతం(జనరల్)12వార్డులు, నల్లబోయనపల్లి(బీసీ మహి)10వార్డులు, ఓబుళాపురం (జనరల్ మహి)10 వార్డులు, పోట్లమర్రి(జనరల్ మహి) 12 వార్డులు, సంగాల (ఎస్టీ జన రల్)8 వార్డులు,సంజీవపురం(జనరల్ మహి)12 వార్డులు, తంబాపురం (ఎస్సీ జనరల్) 10వార్డుల స్థానాలను రిజర్వేషన్లు ఖరారు చేసి ఉన్నతాధికారులకు పంపి ఆమోదం పొందినట్లు అధికారులు ప్రకటించారు.వీటిని ఆయా రాజకీయ పార్టీలకు అందజేసినట్లు వివరించారు.

మున్సిపల్ చైర్మన్, టీడీపీ కౌన్సిలర్లకు కమిషనర్ అభినందనలు



ధర్మవరం నవంబర్ 11 మనంన్యూస్ : మున్సిపల్ ఎన్నికల్లో మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన టీడీపీకి చెందిన పరిసే సుధాకర్‌తో పాటు టీడీపీ పార్టీకి చెందిన 28 మంది వార్డు కౌన్సిలర్లకు మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బుధవారం చైర్మన్, కౌన్సిలర్లను కమిషనర్ మర్యాదపూర్వకంగా కలుసుకొని అభినందించారు. అనంతరం వారు మున్సిపల్ కార్యాలయానికి సంబంధించిన పలు సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. తదుపరి మున్సిపల్ చైర్మన్ పరిసే సుధాకర్‌తో పాటు 28 మంది వార్డు కౌన్సిలర్లను కమిషనర్ వెంకట రమణయ్య శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా చైర్మన్, కౌన్సిలర్లు కమిషనర్ వెంకట రమణయ్యకు కృతజ్ఞతలు తెలియజేశారు.

సబ్ జూనియర్ జూడో జిల్లా స్థాయి ఎంపిక పోటీలు

– రాష్ట్రస్థాయి జూడో ఛాంపియన్‌షిప్‌కు 15 మంది విద్యార్థుల ఎంపిక



ధర్మవరం, నవంబర్ 11, మనంన్యూస్ : సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని కళాజ్యోతి సర్కిల్ సమీపంలో ఉన్న జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రాంగణంలో సబ్ జూనియర్ జూడో జిల్లా స్థాయి ఎంపిక పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వై. సుగుణ, పీడీ స్వరూప హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాలబాలికలు వివిధ బరువు విభాగాల్లో ఉత్సాహంగా పాల్గొని తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన 15 మంది విద్యార్థులు విజయవాడలో జరగనున్న రాష్ట్రస్థాయి జూడో ఛాంపియన్‌షిప్‌కు ఎంపికయ్యారు.బాలికల విభాగంలో ఎంపికైన వారు:నావయశ్రీ, సంధ్య, వైష్ణవి, తన్విక, సింధు, చైత్ర, ప్రణవి, డామేరెసువరీ.బాలుర విభాగంలో ఎంపికైన వారు:వీక్షిత్, మోహిధర్, నితీష్, సిద్ధార్థ, నందవర్ధన్, కోటేశ్వరరావు, మునంద్ర. రాష్ట్రస్థాయి జూడో ఛాంపియన్‌షిప్ పోటీలు నవంబర్ 13, 14,15తేదీల్లోవిజయవాడలోనిర్వహించ నున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ విద్యార్థులుచదువుతోపాటుక్రీడల్లోనూ రాణించాలని



సూచించారు. జూడో వంటి మార్షల్ ఆర్ట్స్ ద్వారా ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, శారీరక దృఢత్వం పెంపొందుతాయని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా విద్యార్థులు ప్రతిభ కనబరిచి సత్యసాయి జిల్లాకుమంచి పేరుతీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా జూడో అసోసియేషన్ ఉపా ధ్యక్షులు ఎస్. షేక్షావలి, ధర్మవరం జూడో కోచ్ ఇనాయత్ భాష, రెడ్డుపరెడ్డి ఖేలో ఇండియా కోచ్, చంద్రకళ పాల్గొన్నారు.

కేజీబీవీ విద్యార్థినుల విద్యా ప్రమాణాలపై సమగ్ర శిక్ష ఉన్నతాధికారి ప్రత్యేక సమీక్ష

■ విద్యార్థినుల్లో ఆత్మవిశ్వాసం పెంపునకు సూచనలు ■ పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యం



బొమ్మనహాల్ నవంబర్ 11 మనంన్యూస్ : మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు సమన్వయకర్త (ఏపీసీ) ఇటీవల రాత్రి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో ఆప్యాయంగా మాట్లాడి, పరీక్షల పట్ల భయాందోళనలు వీడి ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి ఉత్తమ మార్కులు సాధించాలని ప్రోత్సహించారు.పాఠశాలలో విద్యార్థినులకు కల్పిస్తున్న వసతి, భోజనం, ఆరోగ్య సదుపాయాలు, రోజువారీ కార్యక్రమాలను స్వయంగా పరిశీలించిన ఆమె రాత్రి పాఠశాలలోనే బస చేశారు. మరుసటి రోజు ఉదయం విద్యార్థినులతో కలిసి యోగా, వ్యాయామ కార్యక్రమాలను పరిశీలించి, వారి అభ్యసన సామర్థ్యం, చదువుల పురోగతి, పరీక్షల సన్నద్ధతపై సమీక్షించారు. విద్యార్థినులతో వ్యక్తిగతంగా మాట్లాడి సౌకర్యాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అలాగే విద్యార్థినుల ఫిర్యాదుల పెట్టెను పరిశీలించి, అందులో వచ్చిన అంశాలపై తగిన సూచనలు చేశారు. భోజన పట్టికను పరిశీలించడంతో పాటు విద్యార్థినులతో కలిసి అల్పాహారం స్వీకరించారు.ప్రత్యేకంగా విజయపథం కార్యక్రమంలో భాగంగా పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం ప్రత్యేక విద్యా ప్రణాళిక రూపొందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థినులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ నిరంతర అభ్యాసం చేయించాలని, వందశాతం ఉత్తీర్ణత సాధించేలా బాధ్యతాయుతంగా కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. అనంతరం బొమ్మనహాల్‌లో నూతనంగా నిర్మించిన నాలుగో రకం వసతి గృహాన్ని సందర్శించి అక్కడి సౌకర్యాలను పరిశీలించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే అర్హులైన విద్యార్థినులకు అక్కడ వసతి కల్పించే అవకాశాలను పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని మండల విద్యాశాఖాధికారి మల్లికార్జున్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, సమగ్ర శిక్ష వనరుల వ్యక్తులు, వసతి గృహ భాగకాలిక బోధకులకు సూచించారు. ధకులకు సూచించారు.ఈ పర్యటనలో మండల విద్యాశాఖాధికారి మల్లికార్జున్, సమగ్ర శిక్ష వనరుల వ్యక్తులు పాల్గొని పాఠశాల వివరాలను ఉన్నతాధికారికి వివరించారు. ఈ పర్యటనతో విద్యార్థినుల్లో పరీక్షల పట్ల ఆత్మవిశ్వాసం పెంపొందించడంతో పాటు, మెరుగైన విద్యాబోధనకు ఉపాధ్యాయులకు మార్గదర్శనం లభించింది.



సహకారసంఘ సభ్యులు ఈ కేవైసీ చేయించుకోవాలి : లేదంటే ఓటు హక్కు ఉండదు

చిలమత్తూరు, నవంబర్ 11, మనం న్యూస్ : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సభ్యత్వమున్న ప్రతి రైతూ ఈ కేవైసీ చేయించుకోవాలని సోమఘట్ట సహకార సంఘం సెక్రటరీ సాయిరాం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. త్వరలో ప్రాథమికవ్యవసాయసహకార సంఘాలకు ఎన్నికలు జరగనున్నట్లు చెప్పారు. ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలంటే ఈ కేవైసీ తప్పనిసరి చెప్పారు. ఈ కేవైసీ కాకుంటే ఓటు హక్కు ఉండదని చెప్పారు. కేవైసీ కోసం ఆధార్ కార్డ్ (రైతు అసలు ప్రతి జిరాక్స్), ఓటీపీ, బయోమెట్రిక్ కోసం ఆధార్‌కులింక్ అయిన మొబైల్‌తో సంబంధితకార్యాలయానికి వెళ్లాలనితెలిపారు. సోమఘట్ట సహకార సంఘ సభ్యులు సోమఘట్టలోని సొసైటీ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో ఆర్వోలు, ఏఆర్వోలదే కీలకపాత్ర

– డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ జల్లా శ్రీనివాసులు



ధర్మవరం నవంబర్ 11 మనంన్యూస్ : గ్రామపంచాయతీ ఎన్నికలను సజావుగా, పాందర్శకంగా నిర్వహించడంలో రిటర్నింగ్ అధికారులు (ఆర్వోలు), సహాయ రిటర్నింగ్ అధికారులు (ఏఆర్వోలు) కీలకపాత్ర పోషిస్తారని డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ జల్లా శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం డివిజనల్ డెవలప్‌మెంట్ కార్యాలయంలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. నామినేషన్ల స్వీకరణ నుంచి పోలింగ్ నిర్వహణ, ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన వరకు ప్రతి దశలో ఆర్వోలు, ఏఆర్వోలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల విధివిధానాలపై ప్రతి ఒక్కరూ పూర్తి అవగాహన, విషయ పరిజ్ఞానం పెంపొందించుకోవాలని తెలిపారు. గ్రామసీమల అభివృద్ధికి పట్టుకొమ్మలైన గ్రామపంచాయతీల పరిపాలనలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన స్థానిక ప్రజాప్రతినిధులు కీలకపాత్ర పోషిస్తారని ఆయన పేర్కొన్నారు. అలాంటి ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగంగా ఎన్నికలను నిర్వహించేటప్పుడు అధికారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని, ఎన్నికలవిధులను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, జవాబుదారీతనంతో నిర్వహించాలని సూచించారు. ప్రజాస్వామ్య విలువలు పరిఢవిల్లేలా ప్రతి అధికారి తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ధర్మవరం డివిజన్ పరిధిలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు (ఎంపీడీవోలు), మాస్టర్ ట్రైనర్లు, రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.



సత్తిరెడ్డి దెబ్బ... కూటమి అబ్బా!!







- వైసిపి అడ్డగా నార్పల నిరూపితం
- స్థానిక పోరులో ప్రభంజనం..
- చారిత్రాత్మక విజయానికి జననిరాజనం
- నార్పల మండలంలో శైలు మార్క్ ఫ్యాన్ గాలిలో కొట్టుకుపోయిన కూటమి జెండాలు

బుక్కరాయసముద్రం నవంబర్ 11, మనంన్యూస్:

సత్యనారాయణ ఆలియాస్ సత్తిరెడ్డి. ఆ ప్రాంతంలో ఆయనకు తిరుగులేదని మరోసారి స్థానిక పోరుతో నిరూపితమైంది. సత్తి రెడ్డి దెబ్బ కు కూటమి పార్టీ అబ్బా అని కేకలు పెట్టింది. వైసిపి అడ్డగా నార్పల నిరూపిత మైంది. స్థానిక పోరులో ప్రభంజనంతో చారిత్రాత్మక విజయానికి జననిరాజనంతో నార్పల మండలంలో శైలు మార్క్ ఫ్యాన్ గాలిలో కొట్టుక పోయాయి కూటమి జెండాలు. సింగనమల నియోజకవర్గం లోని నార్పల మండలంలో వైసీపీ పార్టీ దాటికి విలవిలలాడిన పసుపు జెండాలు, స్థానిక సంస్థల ఎన్నికల లో భాగంగా ఎంపీటీసీల పోరులో నార్పల వైసీపీ మండలాధ్యక్షుడు సత్య నారాయణ రెడ్డి భార్య అయినటువంటి స్వాతి లతా రెడ్డి సమీప ప్రత్యర్థి పై 984 పైచిలుక ఓట్లతో విజయదుందుభి మోగించారు.అంతేకాకుండా శ్రీలతరెడ్డి చెల్లెలుఅయినటువంటి ప్రసన్న కుమార వైయస్సార్ పార్టీ నుంచి పోటీలో ఉండి సమీప ప్రత్యర్థి పై 599 ఓట్ల మెజారిటీతో గెలుపొందడం మరో విశేషం. నార్పల మండలంలో మొత్తం 16 ఎంపీటీసీ స్థానాలకు పోటీ జరగగా అందులో 13 ఎంపీటీసీ స్థానాలు వైసిపి, మూడు కూటమి విజయకేతనం ఎగర వేయడంజరిగింది అనిఅధికారికంగా అధికారులు ప్రకటించారు.కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్న కూటమి కుతంత్రాలను తట్టుకొని నార్పల మండలంలో వైసీపీ జెండాను రెపరెపలాడించడంలోశైలు తోపాటు మండ లాధ్యక్షుడు అయినటువంటి నార్పల సత్యనారాయణ రెడ్డి, మండల నాయకులు, కార్యకర్తల కృషి అమోఘమని వైసీపీ శ్రేణులు కొనియాడుతున్నారు. కాబోయే ఎంపీపీ శ్రీలత రెడ్డికి సోషల్ మీడియా వేదికగాఅనేకమంది శుభాకాంక్షలు తెలియజేశారు.

అమరాపురం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచు రేసులో టిడిపి బిసి సెల్ అధ్యక్షుడు మారుతి ప్రసాద్

అమరాపురం, నవంబర్ 11,మనంన్యూస్:

మండల కేంద్రమైన అమరాపురం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచు అభ్యర్థిగా మడకశిర నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బిసి సెల్ అధ్యక్షుడు పిఎస్ మారుతి ప్రసాద్ ముమ్మర ప్రయత్నం చేస్తున్నట్లు విశ్వాసనీయ వర్గాల ద్వారా తెల్సింది. మారుతి ప్రసాద్ తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం ముందునుండి పాటు పడుతున్న విషయం తెల్సిందే. టిడిపి కష్టకాలంలో టిడిపి కార్యకర్తలకు అండగా ఉంటూ వారి కష్టాల్లో పాలుపంచుకుంటూ తన చేతనైనా సహాయ సహకారాలు, ఆర్థిక సహాయం అందిస్తూ అందరి వాడుగా పార్టీ శ్రేణుల్లో ముద్ర వేసుకున్న విషయం తెల్సిందే. ఇటీవలే జరిగిన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో అమరాపురం 1,2 ఎంపీటీసీ స్థానాల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు గెలుపుకోసం పార్టీ శ్రేణులతో కలసి తన పంతు బాధ్యతగా పాటు పడిన విషయం తెల్సిందే. టిడిపి అభివృద్ధికి నిరం తరం పాటు పడుతున్న మారుతి ప్రసాద్ ఇప్పటి వరకు ఎలాంటి పదవులను ఆశించకుండా ప్రస్తుత




ఎమ్మెల్యే ఎంఎస్ రాజు విజయం కోసం ఎన్నికల్లో మండల వ్యాప్తంగా టిడిపి ఆధ్వర్యంలో తనదైన శైలీలో ప్రచారం చేస్తూ తనవంతు బాధ్యతగా మారుతి ప్రసాద్ పాటుపడ్డారని కార్యకర్తలు బహిరంగంగానేచర్చించుకోవడంవిశేషం. అమరాపురం పట్టణ తెలుగుదేశం పార్టీలో వివాదరహితుడుగా, అందరివాడుగా కార్యకర్త స్థాయినుంచి పార్టీ అధిష్టానం వరకు మంచి పేరువుంది. అంతే కాక అమరాపురం పట్టణంలో అన్ని వర్గాల ప్రజలతో ప్రసాద్ కు పార్టీలకు అతీతంగా మంచి తత్సంబంధాలూకూడా ఉన్నాయి అనడంలో ఎలాంటి సందేహంలేదు.పార్టీ అధిష్టానంతో పాటు ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, ఎంపీ బీకే పార్థసారథి వారి అండదండాలు కూడా మారుతి ప్రసాద్ కు పుష్కళశీగానే వున్న విషయం తెల్సిందే.ఇదిలా ఉండంగా ఇదే నేలలోనే జరగనున్న సర్పంచ్ ఎన్నికల్లో అమరాపురం మేజర్ గ్రామ పంచాయతీ బిసి జనరల్ కావడంతో టిడిపి సీనియర్ నాయకుడు పిఎస్ మారుతి ప్రసాద్ టిడిపి మద్దతు సర్పంచు అభ్యర్థిగా పోటీ చేసేందుకు తనకు ఒక్క అవకాశం కల్పించాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను, నాయకులను, అభిమానులను అభ్యర్థిస్తున్నారు. ఏది ఏమైనను మంచికి మారు పేరు, వివాద రహితుడు, అందరి వాడు పిఎస్ మారుతి ప్రసాద్ కు ఈ ఎన్నికల్లో అమరాపురం మేజర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్సీకు అవకాశం కల్పిస్తే మాత్రం ప్రసాద్ విజయం ఖాయమని కార్యకర్తలు చర్చించుకోవడం విశేషం.

పీజీ స్పాట్ అడ్మిషన్ల రద్దు నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి

- పేద విద్యార్థులకు యూనివర్సిటీల్లో చదువుకునే అవకాశం కల్పించాలి
- ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్

అనంతపురం, నవంబర్ 11 మనంన్యూస్ :

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో పీజీ స్పాట్ అడ్మిషన్లను రద్దు చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ భవనం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం శ్రీకృష్ణదేవరాయవిశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతురు పరమేష్, జిల్లా అధ్యక్షుడు తరిమెల గిరి, ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, అధ్యక్షుడు పవన్ నాయకులు మాట్లాడుతూ.. పీజీ స్పాట్ అడ్మిషన్ల రద్దు నిర్ణయం వల్ల పేద, మధ్య తరగతి విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులతో చదువులు కొనసాగించలేకపోతున్న అనేక మంది విద్యార్థులకు స్పాట్ అడ్మిషన్లు ఒక అవకాశంగా ఉన్నాయని తెలిపారు. అలాంటిఅడ్మిషన్లను రద్దు చేయడం వల్ల విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. యూనివర్సిటీలనుఅభివృద్ధిచేయాల్సిన ప్రభుత్వాలు, విద్యార్థులకు ఉన్నత విద్యా అవకా శాలనుతగ్గించే



నిర్ణయాలు తీసుకోవడం ఎందుకని ప్రశ్నించారు. ఇప్పటికేఅనేకయూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్నతరగతి గదులు, తగ్గుతున్న విద్యార్థుల సంఖ్య ఉన్నత విద్యా వ్యవస్థఎదుర్కొంటున్న సమస్యలనుతెలియ జేస్తు న్నాయన్నారు.యూనివర్సిటీలనునిర్వీర్యం చేయ డమే ప్రభుత్వలక్ష్యమా ?స్పాట్అడ్మిషన్ల రద్దు వెనుక ఉన్న అంతర్యం ఏమిటి ? యూని వర్సిటీలను ఎప్పుడురక్షిస్తారు ?అని ప్రశ్నించారు. వెంటనే పీజీ స్పాట్ అడ్మిషన్ల రద్దు నిర్ణయాన్ని ఉపసంహా రించు కొని,గతంలో మాదిరిగానే స్పాట్ అడ్మిషన్లు నిర్వహించాలని,పేదవిద్యార్థులకుయూని వర్సిటీల్లో ఉన్నత విద్య అభ్యసించే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం, యూనివర్సిటీ అధికా రులు స్పందించి స్పాట్ అడ్మిషన్లు నిర్వ హించక పోతే ఎస్ఎఫ్ఐఆధ్వర్యంలోరాష్ట్రవ్యాప్తంగా ఆందోళ నలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఎస్కే యూ నాయకులుఓబులేసు,రాము,నవీనాష్,రాజేష్ నాగేంద్ర, విష్ణు, సాయి, వసంత్, జయప్రకాష్ పాల్గొన్నారు.

స్థానబలం నిలుపుకున్న ఆ ఇద్దరు నేతలు..!





చిలమత్తూరు, నవంబర్ 10,మనంన్యూస్ : ఇంట గెలిచిరచ్చ గెలవాలనేది పెద్దల సామేత. మొన్న జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికనుంచి, ప్రచారాన్ని బుజాలుకేసుకుని, గెలుపు తీరాలకు చేర్చే వరకు చమటోడ్చిన నాయకులు వారు. వారే వైసీపీ మండల మాజీ కన్వీనర్ శెట్టిపల్లి జగన్ మోహన్ రెడ్డి, మాజీ ఎంపీపీ వీరాపురం పురుషోత్తమరెడ్డి. అధికారపార్టీ అర్ధ, అంగ బలానికి ఎదురొడ్డి నిలిచి, ఏకపక్షమనుకున్న ఎన్నికల్లో తమ అభ్యర్థు లను విజయతీరాలకు చేర్చే వరకు నిద్ర పోకుండా శ్రమించిన నాయకులు. శెట్టిపల్లి ఎంపీటీసీ వైసీపీ అభ్యర్థిగా మౌనికను నిలబెట్టి జగన్ మోహన్ రెడ్డి గెలిపించుకున్నారు. అదేవిధంగా వీరాపురం ఎంపీటీసీ పార్టీ అభ్యర్థిగా సునీత ను బరిలో నిలిపి, గెలిపించుకున్న పురుషోత్తమరెడ్డి తన పట్టును నిలబెట్టు కున్నారు. పార్టీలో బలమైన ఈ ఇద్దరు నేతలూ తమ తమ పంచాయతీల్లో స్థానబలాన్ని నిలుపుకుని పార్టీలో తమ పట్టును మరింత పెంచుకున్నారు.

గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు శిక్షణ



మడకశిర, నవంబర్ 11,మనంన్యూస్: మడకశిర డివిజన్ పరిధిలో మూడవ విడతలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మడకశిర పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశ భవనంనందు బుధవారం మడకశిర రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి స్టేజ్ 1, స్టేజ్ 2 అధికారులకు శిక్షణ తరగతులను నిర్వహించారు.సర్పంచ్, వార్డు సభ్యులు ఎన్నికలు నిర్వహణ పట్ల ఈ శిక్షణలో మాస్టర్ ట్రైనర్లుగా ఆమిదాలగొంది పాఠశాల అసిస్టెంట్ సురేంద్ర, గౌరీపురం టీచర్ రామ్మోహన్‌లు స్పష్టంగావివరిస్తూ అవగాహన కల్పించారు.ఈ కార్యక్ర మంలో స్థానిక ఆర్‌డిఓశ్రీమతి నాగప్రసన్న లక్ష్మీడి ఎల్‌పిఓ శివనారా యణరెడ్డి, ఎంపీడీఓ సోనిబాయి, డిప్యూటీ ఎంపీడీఓ, మడకశిర నియోజక వర్గంలోని 5మండలాలకు చెందిన స్టేజ్ 1,స్టేజ్ 2 అధికారులు, పాల్గొన్నారు.



కెనరా బ్యాంకు గ్రామీణస్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో మొబైల్ రిపేర్ పట్ల శిక్షణ

– ఎంపీడీఓ రామారావు



అమరాపురం, నవంబర్ 11, మనంన్యూస్: కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ఇదే నెల 17నుండి డిసెంబర్ 30 వరకు సెల్ (మొబైల్)ఫోన్ రిపేర్ పట్ల శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్లు అమ రాపురం ఎంపీడీఓ డి. రామారావు తెలిపారు. బుధవారం తన కార్యాల యంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ శ్రీ సత్యసాయి జిల్లా జిల్లా కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (రూడ్ సెట్) ఆధ్వర్యంలో నిర్వహించే మొబైల్ ఫోన్ రిపేర్ శిక్షణ తరగతులను నిరుద్యోగులైన వారు ఈ సదావకాశంను సద్వినియోగం చేసుకుని ఉపాధి అవకాశాలతో లబ్ధిపొందాలన్నారు. శిక్షణ కాలంలో భోజనశీ, వసతి,సర్టిఫికెట్ పూర్తిగా ఉచితమన్నారు.కెనరా బ్యాంకు గ్రామీణ అభివృద్ధి, స్వయం ఉపాధి శిక్షణ సంస్థ(రూడ్ సెట్)ఆధ్వర్యంలో నిర్వహించే ఈ శిక్షణ తరగతులకు శ్రీ సత్య సాయి జిల్లాకు చెందిన గ్రామీణ యువకులు తెలుగు వ్రాయడం, చదవడం ఉంటే చాలన్నారు. 19సంవత్సరాలు నుండి 50 సమావత్సరాలు వయసు కలిగిన అందరు అర్హులేనన్నారు.మరిన్ని వివరాలకు 8977718982 నంబర్ కు ఫోన్ చేసి సంప్రదించాల్సిందిగా ఎంపీడీఓ రామారావు కోరారు.

సర్పంచ్ ఎన్నికల్లో అప్రమత్తంగా ఉండాలి

సిబ్బందితో సమీక్ష నిర్వహించిన రూరల్ సీఐ జనార్దన్



చిలమత్తూరు, నవంబర్ 11, మనం న్యూస్ : గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని హిందూపురం రూరల్ సీఐ జనార్దన్ పేర్కొన్నారు. తన సిబ్బందితో చిలమత్తూరు పీఎస్ లో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా, పారదర్శకంగా జరిగేలా పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలనూ, సూచనలనూ సిబ్బందికి వివరించారు. ఎన్నికల సన్నద్ధత, భద్రతా ఏర్పాట్లు, శాంతిభద్రతల పరిరక్షణ, ముందస్తు నివారణ చర్యలు తదితర అంశాలపై సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ, తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిరంతరం అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలని సిబ్బందికి సూచించారు.

ప్రభుత్వ పాఠశాలాల భద్రత ఏర్పాటు చేయాలి

విద్యార్థి జేఏసీ అమర్ యాదవ్



అనంతపురం, నవంబర్ 11 మనంన్యూస్: జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలకు భద్రత సెక్యూరిటీని, సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ జేఏసీ నేతలు బుధవారం డీఈవోకి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్ మాట్లాడుతూ.. ఇటీవల రాప్తాడు మండల కేంద్రంలో విద్యార్థునులపైన జరిగిన సంఘటన అందరికి తెలిసిన విషయమే. అక్కడ మెయిన్ గేట్ వద్ద భద్రత సెక్యూరిటీ సిబ్బంది లేకపోవడం వల్లనే ఇద్దరి అమ్మాయిలపై దాడి చేయడం జరిగిందన్న విషయాన్ని గుర్తు చేశారు. రాప్తాడు సంఘటనలు తిరిగి జిల్లాలో ఎక్కడ జరగకుండా పైఅధికారులకు, ప్రభుత్వం వద్దకు తీసుకెళ్లి అన్ని ప్రభుత్వ పాఠశాలలకు భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే కొన్ని ప్రభుత్వ పాఠశాలలకు కాంపౌండ్ వాల్ లేకుండా విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని, ఎక్కడైతే పాఠశాలలకు కాంపౌండ్ గోడలు లేవో, అలాంటి వాటిని గుర్తించి వెంటనే చర్యలు తీసుకుని విద్యార్థులను కాపాడాలని విన్నవించారు. దాడిలో గాయపడిన విద్యార్థులనుల తల్లిదండ్రులను ప్రభుత్వం ఆదుకొని, ఇంటికొక ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యశ్వంత్, మురళి, కిరణ్ రెడ్డి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

శ్రేయోభిలాషులందరికీ ధన్యవాదములు

మాజీ ఎంపీపీ పురుషోత్తమరెడ్డి



చిలమత్తూరు, నవంబర్ 11, మనం న్యూస్ : పోలీసులు తనపై పెట్టిన కేసు విషయంలో తనకు సహకరించిన ఆత్మీయులు, స్నేహితులు మరియు శ్రేయోభిలాషులందరికీ మాజీ ఎంపీపీ, వైసీపీ జిల్లా కార్యదర్శి పురుషోత్తమరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు. హిందూపురం కోర్టు వద్దకు వచ్చి,తనకు అండగా నిలిచి, మనోధైర్యాన్ని ఇచ్చిన ప్రతి ఇక్కరికీ కృతజ్ఞతుడని చెప్పారు. పార్టీ శ్రేణుల ప్రేమ, అభిమానం, మద్దతు మరియు ఆత్మీయత తనకు కొండంత ధైర్యాన్ని ఇచ్చాయన్నారు. అంతేకాకుండా న్యాయపరంగా అండగా నిలిచిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్‌కు చెందిన న్యాయవాదులందరికీ ప్రత్యేకంగా తన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

సర్పంచ్ ఎన్నికల్లో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

ఏపీటీఎఫ్ 1938 అనంతపురం జిల్లా శాఖ వినతి



అనంతపురం, నవంబర్ 11 మనంన్యూస్ : రాబోయే గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో.. ఎన్నికల విధుల్లో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీటీఎఫ్ 1938 అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పద్మావతికి వినతిపత్రం సమర్పించారు. ఇటీవల జరిగిన ఎంపీటీసీ/ జడ్పిటిసి ఎన్నికల్లో ఉపాధ్యాయులకు దాదాపు 100 కిలోమీటర్ల దూరంలో విధులు కేటాయించడం, అనారోగ్యంతో ఉన్నవారికి సైతం విధులు అప్పగించడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయని సంఘం పేర్కొంది. ఈ సందర్భంగా సర్పంచ్ ఎన్నికల్లో సమీప పంచాయతీలు లేదా పక్క మండలాల్లో విధుల కేటాయింపు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, గర్భిణీలు, చంటిబిడ్డల తల్లులు, దివ్యాంగులు, 58 సంవత్సరాలు పైబడిన వారికి మినహాయింపు, పెండింగ్ రెమ్యునరేషన్ చెల్లింపు, పోలింగ్ మరుసటి రోజు విధులు నిర్వహించిన అందరికీ ఓడి, రూట్ల వారీగా బస్సు సౌకర్యం, నాణ్యమైన భోజనం, మంచినీరు, పోలింగ్ కేంద్రాల వద్ద, కౌంటింగ్ సమయంలో పటిష్ట పోలీసు భద్రత, మహిళా ఉద్యోగులకు ప్రత్యేక రక్షణ, మినహాయింపు కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు తదితర డిమాండ్లను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వినతిపై స్పందించిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పద్మావతి.. రూల్స్ ప్రకారం అవకాశం ఉన్న మేరకు సమీప పంచాయతీలు లేదా నైబర్ మండలాల్లోనే విధులు కేటాయిస్తామని, రెమ్యునరేషన్ చెల్లింపుల్లో ఏకరూపత, మెరుగైన భోజన వసతులు ఏర్పాటు చేసేవిధంగా తగు సూచనలు ఇస్తామని, అనారోగ్య సమస్యలున్నవారికి మినహాయింపుకు వినతులు స్వీకరిస్తామని తెలిపారు. అదేవిధంగా పోలీసు భద్రత, పోలింగ్ మరుసటి రోజు ఓడి, బస్సు సౌకర్యం, రెమ్యునరేషన్ పెండింగ్ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏపీటీఫ్ 1938 అనంతపురం జిల్లా అధ్యక్షులు జి.రవీంద్ర, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ నాయక్, జిల్లా గౌరవ అధ్యక్షులు అశోక్ నాయక్, ఏపీటీఎఫ్ నాయకులు షమీ, రవి, లక్ష్మిరెడ్డి, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

స్కౌట్ అండ్ గైడ్స్‌లో 'ఎస్.ఆర్' కాలేజీ విద్యార్థిని ప్రతిభ



అనంతపురం నవంబర్ 11 మనంన్యూస్ : అనంతపురం నగరంలోని కదిరి రోడ్డు టీవీ కవర్ ఎదురుగా ఉన్న ఎస్.ఆర్. ప్రైమ్ జూనియర్ కళాశాల విద్యార్థిని భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ పరీక్షలలో ఘనవిజయంసాధించింది. ఆంధ్రప్రదేశ్ నుండి సుమారుగా రెండు వేల మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, అందులో పది మందిని ఎంపిక చేశారు. ఆ పది మందిలో ఎస్. కొండాపురంకు చెందిన ఎస్.ఆర్. జూనియర్ కళాశాల విద్యార్థిని ఆర్. సింధుప్రియ ఎవరికైనట్లు కళాశాల ఏజీఎం సి. జగన్మోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్ వి వన్నప్ప తెలిపారు. 7-11-2026 వ తేదీన గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా రాజ్య పురస్కార అవార్డును అందుకోవడం జరిగింది. గవర్నర్ చేతుల మీదుగా రాజ్య పురస్కార అవార్డును అందుకున్న ఆర్. సింధుప్రియను ఎస్.ఆర్. విద్యాసంస్థల చైర్మన్ ఎ. వరద రెడ్డి, డైరెక్టర్లు ఎ. సంతోష్ రెడ్డి, ఎ. మధుకర్ రెడ్డి, సీ.ఈ.ఓ సురేంద్ర రెడ్డి, ఏ.పి. జి.యం. రాజేంద్ర ప్రసాద్, అనంతపురం జోనల్ ఇన్చార్జి ఎం. శివకుమార్, డీన్ కె రాధాకృష్ణ అభినందనలతో కొనియాడారు. ఈ అమ్మాయి విజయం ఎస్.ఆర్. జూనియర్ కళాశాలలకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని ఏజీఎం సి జగన్మోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్ వి వన్నప్ప,సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు. ఈ అమ్మాయి ఇలాగే ముందు ముందు ఇంకా ఎన్నో పురస్కారాలు అందుకోవాలని ఆశీర్వదించారు.




ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలి



అనంతపురం, నవంబర్ 11 మనంన్యూస్: 2003 డీఎస్సీ ఉపాధ్యాయులు సీపీఎస్ నుంచి ఓపీఎస్‌కు మారేందుకు అవసరమైన అన్నెక్సురేస్ ఇతర ధ్రువీకరణ పత్రాల జారీకి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు బుధవారం డీఈఓను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2003 డీఎస్సీ ద్వారా నియమితులైన అర్హులైన ఉపాధ్యాయులకు సీపీఎస్ నుంచి పాత పెన్షన్ విధానంలోకి మారేందుకు రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేయడం హర్షణీయం అన్నారు. ఈ నేపథ్యంలో అర్హులైన ఉపాధ్యాయులు ఓపీఎస్ ఆప్షన్ నమోదు చేసుకునేందుకు అవసరమైన అన్నెక్సురేస్, సర్వీస్ వివరాలు, నియామక సంబంధిత ధ్రువీకరణ పత్రాలను సకాలంలో పొందేందుకు తగిన ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందని, కావున తమ పరిధి లోని 2003 డీఎస్సీ ఉపాధ్యాయుల సౌకర్యార్థం జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసి, ఒక నోడల్ అధికారిని నియమించి, అవసరమైన అన్నెక్సురేస్, ఇతర ధ్రువీకరణ పత్రాలను ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన అందించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన 2026 డిసెంబర్ 31 గడువులోగా అర్హులైన ఉపాధ్యాయు లందరూ ఓపీఎస్ ఆప్షన్ ప్రక్రియను పూర్తి చేసుకునేలా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షురాలు కళ్యాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్న, జిల్లా నాయకులు ఎర్రిస్వామి, 2003డీఎస్సీ ఫోరంనాయకులు మారుతి ప్రసాద్, మధు కుమార్, నాగభూషణం, వరదరాజులు, అక్కులప్ప ఆదినారాయణ, రాజేష్, రామకృష్ణ,సాయినాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జేఎన్టీయూపు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి.. ప్రిన్సిపాల్ డా.భూపాళం ప్రదీప్ కుమార్ ఎంపిక



అనంతపురం, నవంబర్ 11 మనంన్యూస్ : జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం (జేఎన్టీయూఏ) ప్రకటించిన 2026 సంవత్సరపు యూనివర్సిటీ బెస్ట్ టీచర్ అవార్డుకు అనంతపురంలోని బాలాజీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ డా.భూపాళం ప్రదీప్ కుమార్ ఎంపిక య్యారు. ఫార్మాస్యూటికల్ సైన్సెస్ విభాగంలో ఆయన చేసిన విశేషమైన విద్యా సేవలను గుర్తిస్తూ ఈ ప్రతిష్టాత్మక పురస్కారానికి ఎంపిక చేశారు. బుధవారం జేఎన్‌టీయు అనంతపురం పరిపాలనా భవనంలోని ఆర్యభట్ట ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో జేఎన్టీయు ఉప కులపతి, ఆచార్య సుదర్శన రావు ఈ అవార్డును ఆయనకు అందజేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రారు ఆచార్య దుర్గాప్రసాద్, డైరెక్టర్ ఆఫ్ అకడమిక్ అండ్ ప్లానింగ్ ఆచార్య సత్యనారాయణ పాల్గొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో.. బోధన, పరిశోధనా రంగాల్లో ప్రోత్సాహం కల్పించడంలో..విద్యాసంస్థ అభివృద్ధికి కృషి చేయడంలో ఆయన అందిస్తున్న సేవలకు ఈ పురస్కారం ఒక గొప్ప గుర్తింపు అని కళాశాల చైర్మన్ డాక్టర్ పల్లె వెంకట కృష్ణ కిశోర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రదీప్‌కుమార్‌నిఅభినందించారు. కళాశాల ప్రత్యేక అధికారి ఆచార్యశ్రీనివాసులురెడ్డి,కళాశాల యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి ఈ సందర్భంగా ప్రదీప్ కుమార్‌ని ప్రశంసించారు. బాలాజీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ యాజమాన్యం, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు డాక్టర్ భూపాలం ప్రదీప్ కుమార్‌కు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

మోడల్ పాఠశాలలో విద్యార్థినులకు తాగునీటి సౌకర్యం కరువు



కళ్యాణదుర్గం 11 నవంబర్ మనం న్యూస్: పట్టణంలోని మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల నందు గత ఐదు రోజుల నుండి విద్యార్థిని విద్యార్థిని లకు త్రాగునీరు లేక ఉన్న వాటితోనే కాలం గడిపే పరిస్థితి తలెత్తింది. మంగళవారం విద్యార్థుల తల్లిదండ్రులు పాత్రికేయులకు సెల్ ఫోన్ సంభాషణ ద్వారా తెలిపిన మేరకు ఐదు రోజుల నుండి త్రాగునీరు సౌకర్యం లేకపోవడంతో(హాస్టల్) విద్యార్థులు స్వచ్ఛందంగా ధర్నా చేయాలని నిర్ణయించు కోగా ప్రధాన ఉపాధ్యాయురాలు మారుమతులు చేస్తామని హామీ ఇవ్వడంతో వెనుతిరిగారు. సకాలంలో మారుమతులు చేయించి విద్యార్థిని విద్యార్థిని లకు త్రాగునీటి సౌకర్యం మరల తలెత్తకుండా చూడాలని తల్లిదండ్రులు తెలిపారు.

గ్రామ అభివృద్ధే ధ్యేయం... సిద్ధ రామాదేవి సర్పంచ్ బరిలోకి!



నంబుల పూలకుంట నవంబర్ 11 మనం న్యూస్: మరికొమ్మదిన్నె గ్రామ అభివృద్ధి కోసం యువ నాయకుల అండతో సిద్ధ రామాదేవి సర్పంచ్ ఎన్నికల బరిలోకి సిద్ధమవుతున్నారు. సర్పంచ్‌గా అవకాశం కల్పిస్తే సోలార్ కంపెనీ సహకారంతో సీఎస్ఆర్ నిధులు తీసుకొచ్చి గ్రామ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాననే సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. పదవిని ఆశించడం కాదు... గ్రామ ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే తన లక్ష్యమని, యువతను భాగస్వాములుగా చేసుకుని మరికొమ్మదిన్నెను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాననే ఆశయంతో ఉన్నారు. యువతకు ఉపాధి... ప్రతి ఇంటికి అభివృద్ధి... మరికొమ్మదిన్నెకు కొత్త దిశ!

టిడ్కో గృహాల లబ్ధిదారుల వాటా సొమ్ము తిరిగి వాపసు



హిందూపురం (మనం న్యూస్) నవంబర్ 11: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, టిడ్కో గృహాల కోసం గతంలో దరఖాస్తు చేసుకుని, లబ్ధిదారుల వాటా మొత్తాన్ని చెల్లించినప్పటికీ గృహాలు పొందని వారికి, అలాగే గృహాల కేటాయింపు రద్దు అయిన లబ్ధిదారులకు వారు చెల్లించిన లబ్ధిదారుల వాటా మొత్తాన్ని తిరిగి చెల్లించేందుకు ఆదేశాలు జారీ చేయబడినవని హిందూపురం మున్సిపల్ కమిషనర్ వి మల్లికార్జున బుధవారం పేర్కొన్నారు. అందులో భాగంగా హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని టిడ్కో గృహాల కోసం గతంలో దరఖాస్తు చేసుకుని, లబ్ధిదారుల వాటా మొత్తాన్ని చెల్లించినప్పటికీ గృహాలు పొందని లబ్ధిదారులు హిందూపురం మున్సిపల్ కార్యాలయంలోని టౌన్ ప్లానింగ్ విభాగంలోని ఇ. రాఘవేంద్ర సి.ఎల్.టి.సి.ని సంప్రదించి, తమ పేరు, ఆధార్ నంబర్, మొబైల్ నంబర్, లబ్ధిదారుల వాటా చెల్లించిన డీడీ వివరాలు మరియు బ్యాంక్ ఖాతా వివరాలను పూర్తి స్థాయిలో సమర్పించవలసి ఉంటుందనీ కమిషనర్ తెలిపారు.లబ్ధిదారుడు మరణించి ఉన్నట్లయితే, వారి కుటుంబ సభ్యులు లీగల్ హెయిర్ సర్టిఫికెట్ తో పాటు స్వీయ ధృవీకరణ పత్రం ఆధార్ నంబర్, మొబైల్ నంబర్, లబ్ధిదారుల వాటా చెల్లించిన డీడీ వివరాలు మరియు బ్యాంక్ ఖాతా వివరాలను పూర్తి స్థాయిలో సమర్పించవలసి ఉంటుందన్నారు.అదేవిధంగా లబ్ధిదారులు వేరే ప్రాంతాలకు వలస వెళ్లినట్లయితే లేదా ప్రస్తుతం అందుబాటులో లేని సందర్భంలో, వారి కుటుంబ సభ్యులు లేదా అధీకృత వ్యక్తులు అఫిడవిట్, ఆధార్ కార్డు, లబ్ధిదారుల వాటా చెల్లించిన డీడీ వివరాలు మరియు బ్యాంక్ ఖాతా వివరాలకు సంబంధించిన జిరాక్స్ ప్రతులను పూర్తి స్థాయిలో సమర్పించవలసి ఉంటుందనీ తెలిపారు.లబ్ధిదారులు సమర్పించిన వివరాలు మరియు పత్రాలను సంబంధిత అధికారులు పరిశీలించిన అనంతరం. అర్హత కలిగిన లబ్ధిదారులకు వారు చెల్లించిన లబ్ధిదారుల వాటా మొత్తాన్ని ప్రభుత్వ నిబంధనల మేరకు తిరిగి చెల్లించడం జరుగుతుంది. సంబంధిత లబ్ధిదారులు పై వివరాలు మరియు అవసరమైన పత్రాలను పూర్తి స్థాయిలో సమర్పించి, రీపండ్ ప్రక్రియకు సహకరించవలసిందిగా కమిషనర్ స్పష్టం చేశారు.

ఎమ్మెల్యే ఔదార్యం తాగునిటీ కష్టాలకు చెక్

– తలుపుల, ఎన్.పి.కుంట మండలాలకు మెయిన్ బ్రాంచ్ కెనాల్ ద్వారా నీటి విడుదల



కదిరి,నవంబర్11మనంన్యూస్: కదిరి నియోజకవర్గంలోని తలుపుల, ఎన్.పి.కుంట మండలాల రైతులు, ప్రజల నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ప్రత్యేక చొరవతో బుధవారం మెయిన్ బ్రాంచ్ కెనాల్ ద్వారా నీటిని విడుదల చేయడం జరిగింది.
ఎల్‌నినో ప్రభావంతో తాగునీరు, సాగునీటి సమస్యలు తలెత్తే పరిస్థితులు ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో రిజర్వాయర్లలో నీటిని నిల్వ చేయడం జరిగింది.



రాబోయే వేసవిలో నీటి ఎద్దడి రాకుండా చూడాలనే ప్రభుత్వ లక్ష్యంతో పాటు రైతుల ఇబ్బందులు, మామిడి రైతుల అవసరాలు, ప్రజల తాగునీటి సమస్యలను ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేక చొరవ చూపడంతో నీటి విడుదలకు చర్యలు చేపట్టడం జరిగింది.
ఈ సందర్భంగా రైతులు ఎవరూ స్వయంగా కాలువలు తెంచడం, అనుమతులు లేకుండా చెరువులకు నీటిని మళ్లించడం వంటి చర్యలకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేశారు. అత్యవసరమైన చెరువులకు అధికారుల సమన్వయంతో ప్రభుత్వమే నీటిని అందించే చర్యలు చేపడుతుందని తెలిపారు. రైతులు, ప్రజల నీటి అవసరాలను గుర్తించి వారి సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ నిరంతరం కృషి చేస్తున్నారని, నీటిని పొదుపుగా వినియోగించుకుంటూ అధికారులకు సహకరించాలని కోరారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు

కదిరి అర్బన్ నవంబర్ 11 మనం న్యూస్: రూరల్ పరిధిలోని మోటుకుపల్లి గ్రామంలో బుధవారం సీజనల్ వ్యాధులపై పట్నం ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి నవీన్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ అవగాహన సదస్సులో డాక్టర్ నవీన్ మాట్లాడుతూ ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వైద్యాధికారుల సలహా మేరకు రోగులు మందులు వాడాలని ఆయన తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్,జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ పై రోజా బేగం ఆదేశానుసారం వచ్చినటువంటి డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ రామచంద్ర మాట్లాడుతూ యాంటీబయాటిక్స్, పెయిన్ కిల్లర్స్ వాడటం వల్ల జరిగే దుష్పరిణామాలు గురించి అవగాహన కల్పించారు. అర్హత కలిగినటువంటి వైద్యులు సూచన మేరకు మాత్రమే యాంటీబయాటిక్స్ వాడాలని, కోర్సు పూర్తిగా వాడాలని, క్రమ పద్ధతిలో వాడాలని ,అనర్హత కలిగినటువంటి వ్యక్తులు సలహా మేరకు మందులు తీసుకోరాదని, స్వీయ వైద్యము చేసుకోరాదని, దీనివల్ల జీర్ణాశయ



అంతరాలలో అనేక ఇబ్బందులు మంట అల్సర్లు వాంతులు విరేచనాలు ఏర్పడతాయని, లివర్ సంబంధించిన, ఊపిరితిత్తుల సంబంధించిన, మూత్రపిండాలకు సంబంధించిన, ఇబ్బందులు వస్తాయని తెలియజేశారు. పెయిన్ కిల్లర్స్ తాత్కాలిక ఉపశమనం కలిగించేవే కానీ, వ్యాధిని నయం చేయవని ఇవి విపరీతమైన నొప్పి నివారణ మందులు వాడటం మంచిది కాదని తెలియజేశారు. దోమల ద్వారా వచ్చు వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ మున్నా, కృపారాణి ఆశాలు భాగ్యమ్మ, అంజినమ్మ ,ప్రజలు పాల్గొన్నారు.

ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

– రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు ,నల్లపల్లి, విజయ్ భాస్కర్ వినతి



కుందుర్పి నవంబర్ 11 మనం న్యూస్ : ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించడంతో పాటు, వారి సంక్షేమానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్, రాష్ట్ర అధ్యక్షులు, నల్లపల్లి, విజయ్ భాస్కర్, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ,అనిల్ చంద్ర పునేత వారిని కోరారు.బుధవారం ఆయన విజయవాడలోని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కార్యాలయంలో అనిల్ చంద్ర పునేత వారిని ఏపీ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ,రాష్ట్ర అధ్యక్షులు, నల్లపల్లి, విజయ్ భాస్కర్ మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రంను సమర్పించారు.
ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల విధుల నిర్వహణలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులకు ప్రస్తుతం చెల్లిస్తున్న రెమ్యూనరేషన్‌ను పెంచాలని, మున్సిపల్, జెడ్ పి టి సి, ఎం పి టి సి ఎలక్షన్ రెమ్యూనరేషన్ ల పంపిణీలో తేడాలను సవరించాలని కోరారు, ఏకగ్రీవం అయిన ప్రాంతాలలో ఎలక్షన్ ట్రైనింగ్ కు హాజరైన ఉద్యోగులకు రెమ్యూనరేషన్ ఇవ్వాలని చెప్పారు, ఎన్నికల విధుల సమయంలో ప్రమాదవశాత్తు మరణించే ఉద్యోగుల కుటుంబాలకు రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు, దివ్యాంగ ఉద్యోగులకు ఎలక్షన్ విధుల నుండి పూర్తిగా మినహాయించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆకాంక్షించారు, విధుల నిర్వహణలో ఎదురవుతున్న ఇబ్బందులను తొలగించాలన్నారు, ఉద్యోగుల భద్రత, ఆరోగ్యం, సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.తద్వార ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల నిర్వహణ అత్యంత కీలకమైనదని శెట్టూరు గుర్తు చేశారు, ఎన్నికల ప్రక్రియ విజయవంతం కావడంలో ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని నల్లపల్లి విజయ్ భాస్కర్ పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం అహర్నిశలు శ్రమించే ఉద్యోగుల సంక్షేమం, భద్రత పట్ల ఎన్నికల సంఘం ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిశీలించి సానుకూల నిర్ణయాలు తీసుకుంటారని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు.

జడ్పిటిసి లక్ష్మి వెంకటేష్ కి సన్మానం

– దుప్పటి శాలువా తో సన్మానించిన కోట వీధి టిడిపి నాయకులు

కళ్యాణదుర్గం 11 నవంబర్ మనం న్యూస్ స్థానిక సంస్థ ఎన్నికల లో కళ్యాణ దుర్గం మండలం జడ్పిటిసి అభ్యర్థిగా అఖండ మెజార్టీతో విజయం సాధించిన గోళ్ల లక్ష్మి వెంకటేష్ లను బుధవారం పట్టణంలోని కోటవీధి కి చెందిన 28 వార్డ్ కౌన్సిలర్ ఎస్ పార్వతి రామన్న స్టోర్ డీలర్ రామాంజనేయులు పార్లమెంట్ సెక్రెటరీ ప్రకాష్ టిడిపి యువ నాయకుడు బోయ మారుతి గర్ల్స్ స్కూల్ చైర్మన్ కోడికి రాము బాబు తదితరులు గోళ్ల గ్రామంలోని వారి స్వగృహం నందు పూల గుచ్చం అందజేసి ఉత్పత్తి శాలువాతో సన్మానించి ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు.





ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం

కుందుర్పి నవంబర్ 11 మనం న్యూస్ : భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ వారి జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవాన్ని బుధవారం స్థానిక బూషి డిగ్రీ కళాశాల లో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో విద్యార్థులు అధ్యాపకులు మధ్యన ఘనంగా జరుపుకున్నారు.అనంతరం ప్రిన్సిపాల్ అధ్యక్షతన సమావేశం కొనసాగింది.
ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అరుణ మాట్లాడుతూ. విద్య యొక్క విలువ, ప్రాముఖ్యత గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసించాలని, విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ వారు విద్యా రంగానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ప్రతి ఒక్కరుకు విద్యా అందాలని, ఆదిశగా ముందుకు ఎదిగేలా పయనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,హనుమంత, రాయుడు, మల్లికార్జున,రవి,అనిల్, యన్ ,ఎస్,ఎస్, పిఓ, నరేష్, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

అన్నిగ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థుల ఎంపికకు సమావేశం



అమడగూరు నవంబర్ 11 మనం న్యూస్
మండల తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరికీ నమస్కారం పుట్టపర్తి నియోజకవర్గం మీూా పల్లె సింధూర రెడ్డి మరియు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ రెడ్డి ఆదేశాల మేరకు రేపు అనగా 12/11/2026 గురువారం మండల వ్యాప్తంగా సర్పంచ్ అభ్యర్థుల ఎంపిక జరుగును ప్రతి గ్రామ పంచాయితీ నందు సమావేశం జరుగును. మహమ్మదాబాద్ ఉదయం 9 గంటలకు. జెకె పల్లి ఉదయం 10.30 నిమిషాలకు. కొట్టువారిపల్లి 12 గంటలకు. తుమ్మల 1.30 నిమిషాలకు. పూలకుంటపల్లి 3 గంటలకు. గుండువారిపల్లి అమడగూరు మరియు చీకురేవులపల్లి 4 గంటలకు.
చినగానిపల్లి 5.30 నిమిషాలకు. కసముద్రం రాత్రి 7 గంటలకు. నిర్వహించబడును.
కావున ప్రతి పంచాయతీ నందు నాయకులు అందుబాటులో ఉండాలని మనవి.
ఈ కార్యక్రమానికి మండల సీనియర్ నాయకులు శ్రీనివాస రెడ్డి కృష్ణమూర్తి గోపాల్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి హాజరు అవుతారు. కావున కూటమి సభ్యులు అందరూ అందుబాటులో ఉండాలని మనవిమండల పార్టీ కన్వీనర్ ఓ గోపాల్ రెడ్డి.

చిరుత ఆచూకీ గుర్తింపు .. అటవీశాఖ సందర్శన

- మనం వార్త స్పందించిన అధికారి.
-నాలుగు గ్రామాలను పరిశీలించిన అటవీ శాఖ అధికారి

కుందుర్పి నవంబర్ 11 మనం న్యూస్ : మండలంలోని బసాపురం, బి, కొత్తూరు, బొమ్మజ్జపల్లి, ఏళ్ల చింత గ్రామాలలో చిరుత సంచరిస్తున్న విషయం పాఠకులకు విదితమే. ఈ క్రమంలోనే కళ్యాణదుర్గం అటవీశాఖ సెక్షన్ అధికారి మల్లికార్జున బుధవారం మండలంలోని పై తెలిపిన గ్రామాలను చిరుత పులి ఆచూకీ గుర్తింపు కోసం సందర్శించారు. ఈనెల 11న కుందుర్పి మండలంలో చిరుత సంచారం, రైతుల్లో భయాందోళన అనే వార్త కథనం ప్రచురితం చేసిన విషయం తెలిసిందే. అయితే బుధవారం ఆ వార్తకు ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు అటవీశాఖ అధికారులు స్పందించారు. తద్వారా బసాపురం బొమ్మజపల్లి, బి, కొత్తూరు, ఏళ్ల చింత, గ్రామాలలో అటవీశాఖ అధికారి సందర్శించి పొలాలలో రైతులు కూలీలను చిరుత ఆచూకీ గుర్తింపు కోసం ఆరా తీశారు. మంగళవారం రాత్రి చిరుత కనిపించిందని మహిళా రైతు తెలిపారు. బుధవారం ఉదయం సమయంలో కార్లి గుట్టలోకి చిరుతపులులు ప్రవేశించినట్లు తాను చూశానని వివరించారు. అయితే ఇక్కడ రెండు పులులు సంచరిస్తున్నాయని అధికారికి తెలియజేశారు. అటవి ప్రాంతంలో సేదు తీరడానికి నీరు లేక ఆహారం దొరకక జనారణ్యంలోకి అడవి జంతువులు సంచరిస్తున్నాయని చెప్పారు. ఏదేమైనా అటవీశాఖ అధికారులు చిరుతపులలో సంచారం పై నిఘతో గుర్తించి బంధించేలా చర్యలు తీసుకోవాలని రైతులు అధికారులకు విజ్ఞప్తి చేశారు.





శరణుఘోషలతో మార్మోగిన దామిరెడ్డి.. అయ్యప్ప దీక్షకు శ్రీకారం

- కార్తీక మాసంలో మాలధారణతో ఆధ్యాత్మిక శోభ.. స్వామివారి సన్నిధిలో భక్తుల భక్తిపారవశ్యం
- త్వరలో భారీ అన్నదాన మహోత్సవం.. భక్తులు విరాళాలు అందించి భాగస్వాములు కావాలని ఆలయ కమిటీ విజ్ఞప్తి



గోరంట్ల, నవంబర్ 11, మనం న్యూస్: కార్తీక మాసం వచ్చిందంటే చాలు.. ఆధ్యాత్మిక చింతన, భక్తిభావం, హరిహర తనయుడైన అయ్యప్ప స్వామి నామస్మరణతో భక్తుల హృదయాలు పులకించిపోతాయి. నల్లని వస్త్రధారణ, మెడలో తులసి మాల, నోట శరణుఘోష.. మండల దీక్షతో ఇంద్రియ నిగ్రహం, నియమ నిష్ఠలు, ఆత్మశుద్ధి వైపు అడుగులు పడతాయి. అయ్యప్ప దీక్ష అంటే కేవలం మాలధారణ మాత్రమే కాదు.. చెడు ఆలోచనలకు దూరంగా ఉంటూ, అహంకారాన్ని విడిచి, సమానత్వం, సహనం, సేవాభావంతో జీవించేందుకు చేసే ఆధ్యాత్మిక సాధన. 41 రోజుల మండల దీక్ష అనంతరం శబరిమలలోని అయ్యప్ప స్వామిని దర్శించుకోవడం భక్తులకు జీవితంలో ఓ పవిత్రమైన అనుభూతి. ఈ ఆధ్యాత్మిక వాతావరణంలో గోరంట్ల పట్టణంలోని బస్టాండ్ సర్కిల్ సమీపాన ఉన్న దామి రెడ్డి శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని మాలధారణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి శరణుఘోషల మధ్య భక్తులు భక్తిశ్రద్ధలతో మాలలు ధరించి స్వామివారి మండల దీక్షను ప్రారంభించారు. గుంతపల్లి మూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంతో ఆలయ ప్రాంగణమంతా అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. స్వామివారి సన్నిధిలో మాలధారణ చేసిన భక్తులు నియమ నిష్ఠలతో దీక్షను కొనసాగించి శబరిమల యాత్రకు సిద్ధమవుతున్నారు. ప్రతి ఏడాది సంప్రదాయంగా నిర్వహిస్తున్నట్లుగానే ఈ ఏడాది కూడా త్వరలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. అన్నదానం మహాదానమనే సంకల్పంతో చేపట్టనున్న ఈ సేవా కార్యక్రమానికి భక్తులు తమకు తోచిన విధంగా నగదు లేదా వస్తు రూపంలో విరాళాలు అందించి సహకరించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఈ పవిత్ర కార్యక్రమంలో అయ్యప్ప మాలధారణ భక్తులతో పాటు గ్రామస్తులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని విజ్ఞప్తి చేశారు.

అమడగూరు మండలంలో కూటమి విజయంపై హర్షం

- నూతనంగా ఎన్నికైన జడ్పీటీసీ చంద్రకళ గోపాల్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన
- బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చింత శరత్ కుమార్ రెడ్డి



అమడగూరు నవంబర్ 11 మనం న్యూస్: మండల జడ్పీటీసీగా ఎన్నికైన చంద్రకళ గోపాల్ రెడ్డి గారిని ఈరోజు కలిసి బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చింత శరత్ కుమార్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చింత శరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ప్రజల్లో ఉన్న ఆదరణకు ఈ ఎన్నికల ఫలితాలు నిదర్శనమని పేర్కొన్నారు. కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో డబుల్ ఇంజిన్ సర్కార్ కొనసాగుతుండగా, రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో అమడగూరు మండలంలో కూటమి ప్రజాప్రతినిధులు ఎన్నిక కావడంతో ట్రిపుల్ ఇంజిన్ సర్కార్ తరహాలో అభివృద్ధికి మరింత అవకాశం ఏర్పడిందని ఆయన అన్నారు. రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కూడా కూటమి పార్టీల మధ్య సమన్వయం కొనసాగిస్తూ అన్ని స్థానాల్లో భాగస్వామ్య పార్టీలకు సముచిత ప్రాధాన్యత కల్పించాలని ఆయన కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, రాబోయే రోజుల్లో అమడగూరు మండలానికి మరిన్ని అభివృద్ధి నిధులు, సంక్షేమ పథకాలు తీసుకువచ్చి మండల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు.ఎం నారాయణరెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

బసాపురంలో మేకను చంపిన చిరుతపులి

కుందుర్పి, నవంబర్ 11 మనం న్యూస్ : మండల పరిధిలోని బసాపురం గ్రామ సమీపంలో చిరుతపులి దాడిలో ఒక మేక చనిపోయింది. ఆ గ్రామానికి చెందిన రైతు భూతన్నకు చెందిన మేక పొలాల్లో మేతకు వెళ్లిన నేపథ్యంలో, మంగళవారం చిరుతపులి దాడి చేసి చంపినట్లు గ్రామస్తులు బుధవారం సమాచారం తెలిపారు. వ్యవసాయ పొలాల్లో పని చేస్తున్న కూలీలు చిరుతపులి మేకపై దాడి చేసిన ఘటనను గుర్తించారు. బసాపురం గ్రామపంచాయతీ పరిధిలోని బి.కొత్తూరు, బొమ్మజపల్లి, ఏళ్ళచింత గ్రామాల్లో రెండు చిరుత పులులు రెండు రోజులుగా రాత్రి సమయంలో సంచరిస్తున్నాయని రైతులు తెలిపారు. దీంతో వ్యవసాయ పొలాల్లోకి వెళ్లే కూలీలు, రైతులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.చిరుత దాడిలో చనిపోయిన మేక యజమానికి జరిగిన నష్టంకు అటవీ శాఖ అధికారులు ఆర్థిక సాయం అందించాలని గ్రామస్తులు, బాధితులు కోరారు.

అబుల్ కలాం ఆజాద్ సేవలు ఆదర్శనీయం

- అపిలేపల్లిలో ఘనంగా జయంతి వేడుకలు

కుందుర్పి నవంబర్ 11 మనం న్యూస్. : అలనాటి స్వాతంత్ర్య సమర యోధుడు, తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ సేవలు సమాజానికి ఆదర్శనీయం అని,ఆయన ఆశయాలను ఆచరణలో కొనసాగిస్తాం అని అంగన్వాడీ కార్యకర్త జ్యోతి పేర్కొన్నారు.బుధవారం మండలంలోని అపిలేపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం-1లో భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమర యోధుడు, మహానేత మౌలానా అబుల్ కలాం ఆజాద్ వారి జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ జ్యోతి పాల్గొని మౌలానా అబుల్ కలాం ఆజాద్ వారి సేవలను, దేశ విద్యారంగ అభివృద్ధికి ఆయన చేసిన విశేష కృషిని కొనియాడారు. అంతే కాకుండా సమాజంలో విద్య ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా సుజాత , పిల్లలు పాల్గొన్నారు.



చిరుతలు ఎలుగుబంట్ల సంచారం...భయాం భయంతో రైతులు ప్రజలు

- అటవీ ప్రాంత రహదారుల వద్ద కనిపించని హెచ్చరిక బోర్డులు
- అటవీ ప్రాంతాల్లో అరకోరగా త్రాగునీటి తొట్టెలు
- పట్టణ నడిబొట్టున ఎలుకబంటి సంచారం
- ఎలుకబంట్లు దాడులతో నష్టాల పాలవుతున్న పంటలు
- చర్యలు చేపడతామన్న అటవీ శాఖ అధికారులు కనిపించని చర్యలు.?



కళ్యాణదుర్గం నవంబర్ 11 మనం న్యూస్ : అటవీ ప్రాంతాల ను వదిలి జన నివాసంలో కి వన్యప్రాణాలు సంచారించడం వల్ల ప్రజలు భయాందోళన చెందుతున్నారు. అటవీ శాఖ అధికారులు నిర్లక్ష్య ధోరణి వల్ల ఇటు ప్రజలకు అటు వన్యప్రాణాల కు రక్షణ కరువైంది. ఎలుకబంట్లు గ్రామీణ ప్రాంతాల లో పంట తోటలకు వెళ్లే రైతుల పై దాడులు చేయడం పంటల ను నేలపాలు చేయడం పూర్తిగా రైతులకు నష్టాల పాలు తప్పడం లేదు చిరుతలు ఆవు దూడ ఏనుములు వీధి కుక్కలు పై దాడులు అటవీశాఖ అధికారులు పూర్తిస్థాయిలో చర్యలు చేపడతామని చెప్పడమే తప్ప ఇలాంటి సంఘటనలు చోటు చేసుకున్నప్పుడు మాత్రమే హడావిడి చేయడం అటవీ ప్రాంతంలో త్రాగునీటి సౌకర్యం మరియు రహదారుల వెంబడి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం రైతులకు వాటిపై అవగాహన కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో తెలుపకపోవడం ఇప్పటికైనా అటవీ శాఖ అధికారులు ముందు నిద్ర వీడి చిరుతలు ఎలుగుబంట్ల జన నివాసంలోకి రాకుండా చూడాలని గ్రామీణ ప్రాంతాల రైతులు ప్రజలు తప్పించుకోవడం గమనార్హం

అటవీ ప్రాంతాల్లో కనిపించని హెచ్చరిక బోర్డులు

నియోజకవర్గ వ్యాప్తంగా విస్తరించి ఉన్న అటవీ ప్రాంతంలో ప్రధాన రహదారులకు రైతు పంట పొలాలకు అతి దగ్గర సమీపంలో చిరుతలు ఎలుగుబంట్లు జింకలు వన్య మృగాలు సంచరిస్తున్న హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంలో అధికారులు పూర్తిగా విఫలం అయ్యారు. అరకొరగా ఏర్పాటు చేయడం తో సద్దగించారు.

వన్యప్రాణాలకు తాగునీటి కష్టాలు

కళ్యాణదుర్గం శేట్టూరు కనేకల్లు మూడు సెక్టార్లలో రాష్ట్ర ప్రభుత్వం వన్యప్రాణాల రక్షణ కొర కై తాగునీటి తొట్టెలు అటవీ ప్రాంతాలు దట్టమైన ప్రాంతాలు నిర్మించాలని నిధులు కేటాయించారు. అయితే తాగునీటి సౌకర్యం లేక జన నివాసంలో కి వన్యప్రాణాలు సంచరిస్తున్నాయా రైతులు మూగజీవాలను పంట పొలాల్లోకి రానివ్వకుండా హడలు చేశారా హడలు చేయడం వల్ల చుట్టేసిన ప్రాంతాలనే అవి చుట్టేస్తున్నాయా ఏది ఏమైనాప్పటికీ ఇటు ప్రజలను అటు వన్యప్రాణాల రక్షణ బాధ్యత మొత్తం అటవీ శాఖ అధికారుల పైనే ఉంది.

నిత్యం జన నివాసంలోకి చిరుతలు ఎలుగుబంట్లు

అధికారులు వస్తున్నారు వెళ్తున్నారు చర్యలు చేపడతాం పూర్తిస్థాయిలో నిర్మిస్తాం చెప్పిన మాటలు మాటలకే పరిమితం అవుతున్నాయి తప్ప జననివాసంలో కి ఎలుకబంట్లు చిరుతలు జింకలు ప్రవేశం లేకుండా చేయడం అందుకు తగ్గ చర్యలు చేపట్టడంలో అటవీ అధికారులు పూర్తిగా విఫలం అయ్యారు. పట్టణానికి అతి దగ్గరగా ఉన్న దొడగట్ట గుబనపల్లి ముదిగల్లు గ్రామ లలో అనునిత్యం ప్రజల మధ్యలో కి వన్యప్రాణాలు సంచారించడం ప్రజలు భయాందోళన చెందుతున్నారు. తప్ప అధికారులు నామమాత్రపుగా విధులు నిర్వహించడం తప్ప వర్తిస్తాయిలో చర్యలు చేపట్టడం లేదని రైతులు ప్రజలు వాపోతున్నారు.

హోండా షోరూం సిబ్బంది... పని తీరు మారాలి

- కస్టమర్స్ ఆవేదన
- నాణ్యతలేని జనరల్ సర్వీస్ సర్వీస్ పేరుతో అధిక ధరల మోత ఆయిల్ వాహనాల పార్ట్స్ వివిధ సామాగ్రి లో నాణ్యత లోపం

కళ్యాణదుర్గం 11 నవంబర్ మనం న్యూస్ పట్టణంలోని సాయిబాబా గుడి వైయస్ ఆర్ పార్క్ వద్ద గల హోండా షోరూం సిబ్బంది పనితీరు పై కస్టమర్స్ రోజు రోజుకు విముక్తి చెందుతున్నారు. వివరాల్లోకి వెళితే షోరూం కు 50 కి పై గా వాహనదారులు జనరల్ సర్వీస్ కోసం వెళ్తారు. అయితే షో రూమ్ లో జనరల్ సర్వీస్ లో నాణ్యత కరువైంది. ఇప్పటికే అనేకసార్లు కస్టమర్స్ వారితో వాగ్వాదానికి దిగారు. బుధవారం దివాకర్ నాయక్ అనే కస్టమర్ జనరల్ సర్వీస్ చేయించగా ఆయిల్ సర్వీస్ పై బిల్లు అధిక మొత్తం వేశారు. వాహనం నాణ్యతగా పరిశుభ్రత చేయలేదు చెప్పిన సమయానికి చాలామంది కస్టమర్లకు పని చేయడం లేదు ఈ విషయంపై కాస్త మాటల వాగ్వాదం జరగగా ఇప్పటికైనా కస్టమర్లకు నాణ్యతగా జనరల్ సర్వీస్ చేయాలని ఆవేదనతో వాహనదారులు తెలిపారు.





వృద్ధుడిపై దాడి.. మానవత్వానికే మచ్చ

- మీసాలపల్లి ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి
- గత ఘటనలపైనా నిజానిజాలు తేల్చాలి.. మాజీ మంత్రి పల్లెకు జిల్లా యాదవ సంఘం బహిరంగ విజ్ఞప్తి

పుట్టపర్తి, నవంబర్ 11, మనం న్యూస్: ఒక చిన్న వివాదం.. చివరకు వృద్ధుడిపై దాడికి దారితీసింది. వయసును కూడా చూడకుండా చేయి చేసుకోవడం, రోడ్డుపై ఈడ్చుకెళ్లడం, అసభ్య పదజాలంతో దూషించడం వంటి చర్యలు సభ్యసమాజం తలదించుకునేలా ఉన్నాయని జిల్లా యాదవ సంఘం నాయకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మీసాలపల్లిలో వెలుగుచూసిన ఈ ఘటనపై రాజకీయాలకు అతీతంగా న్యాయం జరగాలని, తప్పు చేసిన వారెవరైనా చట్టం ముందు నిలబెట్టాలని వారు డిమాండ్ చేశారు.

శ్రీ సత్యసాయి జిల్లా నల్లమాడ మండలం మీసాలవాళ్లపల్లిలో వృద్ధుడు కొండిబోయన క్రిష్టప్ప యాదవ్‌పై జరిగిన దాడిని జిల్లా యాదవ సంఘం నాయకులు తీవ్రంగా ఖండించారు. చిన్నపాటి కర్రల వివాదాన్ని కారణంగా చూపుతూ వృద్ధుడిపై విచక్షణారహితంగా దాడి చేయడం, స్థానికులు అడ్డుకునేందుకు ప్రయత్నించినా పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఈ ఘటనలో ఆరోపణలు ఎదుర్కొంటున్న సుధాకర్ రెడ్డిపై పోలీసులు ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని కోరారు.

బాధితుడికి మెరుగైన వైద్యం, తగిన రక్షణ కల్పించడంతో పాటు దాడికి పాల్పడినట్లు నిర్ధారణ అయిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డికి జిల్లా యాదవ సంఘం నాయకులు బహిరంగ విజ్ఞప్తి చేశారు. 2013--14 సంవత్సరాల్లో మీసాలపల్లి, నల్లమాడ ప్రాంతాల్లో వడ్డెర సామాజిక వర్గానికి సంబంధించి చోటుచేసుకున్న ఘటనలు, ఇళ్ల చుట్టూ ముళ్లకంచెలు ఏర్పాటు చేసినట్లు అప్పట్లో వెలువడిన ఆరోపణలపైనా సమగ్రంగా పునర్విచారణ జరిపించాలని కోరారు. గతంలో జరిగిన ఘటనలైనా, ప్రస్తుతం వెలుగులోకి వచ్చిన సంఘటనలైనా ఒకే విధమైన న్యాయప్రమాణాలతో పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. మీసాలపల్లి ఘటనలో ఇరువర్గాల వాదనలు వినడంతో పాటు అందుబాటులో ఉన్న ఆధారాలు, సాక్ష్యాలను పరిశీలించి వాస్తవాలను నిగ్గు తేల్చాలని విజ్ఞప్తి చేశారు. కుల, రాజకీయ ప్రాధాన్యతలకు తావులేకుండా బాధితులకు న్యాయం జరిగేలా మాజీ మంత్రి చొరవ తీసుకోవాలని కోరారు. తప్పు చేసిన వారు శిక్షించబడాలి.. నిర్దోషులకు అన్యాయం జరగకూడదన్నదే తమ అభిమతమని పేర్కొన్నారు.గ్రామాల్లో శాంతిభద్రతలు, సామాజిక సామరస్యం దెబ్బతినకుండా ప్రజాప్రతినిధులు, అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని యాదవ సంఘం నాయకులు సూచించారు. వృద్ధులపై దాడులు చేయడం, చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం ఏ పరిస్థితుల్లోనూ సమర్థనీయం కాదని స్పష్టం చేశారు. ఈ మేరకు జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు లక్ష్మీ నరసప్ప యాదవ్, ప్రధాన కార్యదర్శి ఉమాపతి యాదవ్ తదితర నాయకులు స్పందిస్తూ, మీసాలపల్లి ఘటనపై నిష్పక్షపాత విచారణే అన్ని అనుమానాలకు సమాధానమని పేర్కొన్నారు.





ఎన్నికల నాయకులా..? నిత్యం ప్రజల్లో ఉండే యువతనా..? పంచాయతీ పోరులో యువత గురించి ప్రజల ఆలోచన ఏంటి..?

- పదవి లేకుండానే ప్రజల పక్షాన పోరాటం.. అలాంటి యువతకు పంచాయతీలో అవకాశం దక్కేనా...?

నల్లచెరువు నవంబర్ 11 మనం న్యూస్: గ్రామ పంచాయతీ ఎన్నికల సందడి మొదలవుతున్న వేళ గ్రామాల్లో సర్పంచ్ పదవులను ఆశిస్తున్న వారి పేర్లు తెరపైకి వస్తున్నాయి. అయితే ఎన్నికల సమయంలోనే ప్రజల మధ్యకు వచ్చి హామీలు ఇచ్చే నాయకులు ఒకవైపు ఉంటే.. పదవి లేకుండానే ప్రజా సమస్యలపై స్పందిస్తూ, ప్రజలకు అండగా నిలిచే యువత మరోవైపు ఉన్నారు. అలాంటి వారిని గుర్తించి ప్రోత్సహించాల్సిన బాధ్యత రాజకీయ పార్టీలతో పాటు గ్రామ పెద్దలపైనా ఉందనే చర్చ మండల వ్యాప్తంగా మొదలైంది. ఈ క్రమంలో అల్లగుండు పంచాయతీకి చెందిన 40 ఏళ్ల యువకుడు హరినాథ్ రెడ్డి ఇందుకు ఒక ఉదాహరణగా నిలుస్తున్నారు.వృత్తిరీత్యా విలేకరిగా కొనసాగుతున్న ఆయన కేవలం వార్తలు రాయడానికే పరిమితం కాకుండా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నారు.అంతేకాకుండా తన వార్తలతో సమాజంలో చైతన్యం కలిగిస్తూ, అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారులతో మాట్లాడటం, సమస్యల పరిష్కారానికి చొరవ చూపడం వంటి కార్యక్రమాల్లో తనవంతు పాత్ర పోషిస్తున్నారు. మండలంలో ఏ యువకుడికి ఏ సమస్య వచ్చినా ముందుకు వచ్చి అండగా నిలవడం ఆయనకు ఉన్న గుర్తింపుగా స్థానికంగా చెబుతున్నారు. గతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో పనిచేసినప్పటికీ ప్రభుత్వం అభివృద్ధిని సంక్షేమ పథకాలను చూసి తెలుగుదేశం పార్టీలోకి చేరారు.రాజకీయంగా గతంలో వైకాపాలు, ప్రస్తుతం తెలుగుదేశం పార్టీతో అనుబంధం ఉన్నప్పటికీ, ప్రజా సమస్యల విషయంలో తన పరిధిలో స్పందిస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో ఎన్నికలు వచ్చినప్పుడే ప్రజల మధ్యకు వచ్చే నాయకులకే ప్రాధాన్యత ఇవ్వాలా? లేక ఎన్నికలతో సంబంధం లేకుండా ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములవుతున్న యువతకు కూడా గ్రామ పాలనలో అవకాశం కల్పించాలా ప్రశ్నలు మండల వ్యాప్తంగా వ్యక్తమవుతున్నాయి. ప్రజా సమస్యలపై నిరంతరం స్పందించే వ్యక్తులకు రాజకీయ పార్టీలు, గ్రామ పెద్దలు తగిన గుర్తింపు ఇవ్వాల్సిన అవసరం లేదా అనే అంశం తెరపైకి వస్తుంది. ఈ నేపథ్యంలో యనమల హరినాథ్ రెడ్డికి ఒక్క అల్లగుండు గ్రామపంచాయతీలోనే కాకుండా మండల వ్యాప్తంగా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది అటువంటి వారిని ప్రోత్సహించి రాజకీయాల్లో ఆకాశం కల్పిస్తే బాగుంటుందని చర్చ బలంగా సాగుతోంది. ఆయన వంటి యువకుల సేవలను గుర్తించి, గ్రామాభివృద్ధిలో భాగస్వాములను చేయాలనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గ్రామ పాలన అంటే కేవలం ఎన్నికల్లో గెలిచి కుర్చీలో కూర్చోవడం కాదు.. ప్రజల సమస్యలను తన సమస్యగా భావించి పరిష్కారం కోసం ప్రయత్నించడం. మండల వ్యాప్తంగా ఇటువంటి యువత ఎంతోమంది ప్రజాసేవ చేయాలనే ఉద్దేశంతో, రాజకీయాల్లోకి రావాలని ఆశతో నిస్వార్థంగా పార్టీల కోసం కష్టపడుతూ ఉండే యువత చాలామంది ఉన్నారు.అలాంటి ఆలోచనతో పనిచేసే యువతకు రాజకీయాల్లోనూ, పంచాయతీ పాలనలోనూ ఎలాంటి ప్రాధాన్యత లభిస్తుందో రాబోయే గ్రామ వార్డు సర్పంచ్ ఎన్నికల వరకు వేచి చూడాల్సిందే.

